# కల్తీని ఒక ప్రాణాంతక విపత్తుగా గుర్తించి,దాని పై ఉక్కుపాదం మోపాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో కల్తీ ఆహార అంశాన్ని లేవనెత్తిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు,మార్చి6,ప్రభాతవార్త:** ఆహార కల్తీని ఒక ప్రాణాంతక విపత్తుగా గుర్తించి, దాని పై ఉక్కుపాదం మోపాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలగపూడిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలో పెరుగుతున్న ఆహార కల్తీ సమస్య పై ఆందోళన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆహారమే ఔషధం" అని మన పెద్దలు చెప్పారని, కానీ నేడు అదే ఆహారం విషంగా మారుతున్న పరిస్థితిని మనం చూస్తున్నామని, లాభార్జనే లక్ష్యంగా బియ్యంలో రాళ్లు కలపడం నుండి ప్రారంభమైన కల్తీ, నేడు పవిత్ర ప్రసాదం వరకు చేరుకుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కల్తీ కారణంగా ప్రజల జీర్ణ వ్యవస్థ, నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతోందని పేర్కొన్నారు. కల్తీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు లేకపోవడం, సమర్థవంతమైన తనిఖీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఆహార కల్తీ విచ్చలవిడిగా పెరుగుతోందని అన్నారు. 201419 కాలంలో ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ 100 పాయింట్లకు 47 పాయింట్లతో 10వ స్థానంలో ఉన్నదని గుర్తుచేశారు. ఆ పరిస్థితిని గమనించిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2018లో జీవో జారీ చేసి సిబ్బంది కొరత తీర్చేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు.అయితే గత వైసీపీ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా ఆ జీవోను అమలు చేయకపోవడంతో 2023 నాటికి ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ 100కి 22 పాయింట్లతో 28వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం, కొంతమంది సిబ్బందిని నియమించడం ద్వారా రాష్ట్రం చిట్టచివరి స్థానం నుండి క్రమంగా మెరుగు పడుతున్నదని పేర్కొన్నారు. అయినప్పటికీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఇంకా సిబ్బంది కొరత ఉందని, తనిఖీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియంత్రణ లేకుండా హోటళ్లు, చిరుతిళ్ల బండ్లు పెరుగుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎఫ్ఎస్ ఎస్ఏఐ, అగ్మార్క్ వంటి ప్రమాణాలపై ప్రజల్లో కొంత అవగాహన ఉన్నప్పటికీ, హోటళ్లలో వడ్డించే ఆహారంపై కూడా జాగ్రత్త అవసరమని అన్నారు.ఇందుకు ప్రభుత్వం విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆహార కల్తీని సాధారణ సమస్యగా కాకుండా రాబోయే ప్రాణాంతక విపత్తుగా గుర్తించి, కల్తీకి పాల్పడేవారిపై కఠిన శిక్షలు అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు.

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ స్పందిస్తూ..**

రాష్ట్రంలో ఆహార భద్రతను కాపాడేందుకు ఫుడ్ సేఫ్టీ శాఖ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఆహార వ్యాపార నిర్వాహకులు తప్పనిసరిగా నమోదు చేసుకోవడం లేదా లైసెన్స్ పొందడం ద్వారా భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నోటిఫైడ్ ప్రయోగశాలల్లో క్రమం తప్పకుండా తనిఖీలు, ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ ఆహార నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నామని తెలిపారు. 202324 నుండి జనవరి 2026 వరకు మొత్తం 16,730 ఆహార నమూనాలను పరీక్షించగా, అందులో 1,407 నమూనాలు నాణ్యత లేనివిగా లేదా తప్పుడు బ్రాండింగ్ ఉన్నవిగా గుర్తించినట్లు వెల్లడించారు. వాటిపై కోర్టుల్లో ప్రాసిక్యూషన్ నమోదు చేసి జరిమానాలు విధించడం వంటి చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు

# గుంటూరు వార్త

# ఆత్మశుద్ధికి ప్రతీక రంజాన్ ఉపవాస దీక్ష

**గుంటూరు మార్చి 6, ప్రభాత వార్త ప్రతినిధి :** శుక్రవారం గుంటూరులోని స్వామి థియేటర్ సమీపంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి కేంద్రమంత్రి సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రంజాన్ మాసం మనిషిలో సహనం, దాతృత్వం, సోదరభావం పెంపొందించే పవిత్ర సమయం అని చెప్పారు. ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించడం



డా. పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగ డా. పెమ్మసాని మాట్లాడుతూ మేయర్ కోవెలమూడి రవీంద్ర ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కన్నులవిందుగా జరిగిందని, ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.పవిత్ర రంజాన్ మాసం ఆత్మపరిశీలనకు, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధికి, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, వారితో కలిసి ఇఫ్తార్ స్వీకరించడం సోదరభావానికి నిదర్శనమని అన్నారు. సమాజంలో సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రను ఈ సందర్భంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**చెరుకుపల్లి, మార్చి 6,ప్రభాతవార్త :** లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. చెరుకుపల్లి నుండి గుల్లపల్లి వైపు బైక్ పై వెళుతున్న యువకుడిని ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో యువకుడు



అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో యువకుడు లారీ టైర్ల కింద పడటంతో యువకుడి తల చిద్రమైంది. యువకుడు పరాయి రాష్ట్రం నుండి బతుకుతెరువు కోసం ఇక్కడికి వచ్చి వస్తువులు నమ్ముతూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనపై చెరుకుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నగర పాలక సంస్థ,గుంటూరు.

**పత్రికా ప్రకటన**

**Roc No. 324974/2021/G1,** **Dated : 05-03-2026**

AP బిల్డింగ్ రూల్స్-2017 (సవరించబడిన) నియమం 167 మరియు 168 కింద అందించబడిన అధికారం ప్రకారం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా పట్టణ స్థానిక సంస్థలు రోడ్డు విస్తరణ వంటి ప్రజా ప్రయోజనాల కోసం ఏదైనా ప్రైవేట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి హక్కుల బదిలీని (TDR) ఉపయోగించుకుంటున్నాయి.

దిగువ జాబితా చేయబడిన TDR లు వివిధ రహదారుల కోసం/కొత్త రహదారి కోసం/ రహదారి విస్తరణ కోసం/పబ్లిక్ పర్పస్ కోసం TDR బాండ్లను జారీ చేయాలని ప్రతిపాదించబడింది.

| SL. NO | NAME OF THE LAND OWNER (SRI/SMT) | D.NO/ T.S NO/ R.S NO | NAME OF THE VILLAGE | DOOR NO. | EXTENT OF THE SITE AFFECTED / REQUIRED (IN SQ.MTS) | STATUS OF THE LAND (VACANT/ BUILDING) |
|---|---|---|---|---|---|---|
| | **KANKARAGUNTA ROB TO BRODIPET 1/18 LINE** | | | | | |
| 1 | Smt Sainedi Lakshmi bhavani W/o Srinivasarao | TS No.360 | Guntur | 28-19-978 | 18.80 | BUILDING |
| 2 | Sri Kongala venkateswarlu S/o Kongala venkata Kotaiah | TS.No.359 | Guntur | 5-63-8 | 9.27 | BUILDING |
| 3 | Sri Gurram chaman S/o Sambasiva rao | TS.No.902 | Guntur | 5-64-85 | 20.56 | BUILDING |
| 4 | Sri Gurram suman kumar S/o Gurram venkateswarao | TS.No.368 | Guntur | 5-63-4 | 17.90 | VACANT |
| 5 | Smt Gogada Lakshmi W/o Thirupathirao | TS.No.368 | Guntur | 5-63-3/A | 18.70 | VACANT |
| 6 | Sri Gogada venkata surendra S/o Balaiah | TS.No.368 | Guntur | 5-65-33 | 9.87 | VACANT |
| 7 | Sri Chaganti vara Prasad S/o Parvateeswar Rao | TS.NO.352 | Guntur | 5-63-2 | 6.50 | VACANT |
| 8 | Sri Mothukuri Satish W/o Venkateswara Rao | TS No.349 | Guntur | 5-63-1 | 26.51 | VACANT |
| | **BRODIPET MAIN ROAD FROM LODGE CENTRE (DR. B.R AMBEDKAR CHOWK) TO HINDU COLLEGE JUNCTION** | | | | | |
| 1 | Vakka. Bramhananda reddy S/o koti reddy | TS.NO-14 | Guntur | 6-19-20/1 | 13.8 | Building |
| 2 | Vakka Lakshmi W/o V Bramhananda Reddy | TS.NO-14 | Guntur | 6-19-20 | 13.8 | Building |
| 3 | Vasireddy Seethapathy S/o V Bharatha Rao | TS.NO-14 | Guntur | 6-19-21 | 17.55 | Building |
| 4 | Rayasam Sasidhar S/o Santhosh | TS.NO-14 | Guntur | ,6-19-21 | 15.78 | Building |
| 5 | Bathina Aruna W/o Pulivathi Kaylana Chakaravathi | TS.NO-82, 83 | Guntur | 6-14-34 | 65.65 | Building |
| 6 | 1)Eluri Venkata Rohith Narendra S/o E Srinivasarao 2) Eluri Venkata Aditya Surendra S/o E Srinivasarao | TS.NO-96 | Guntur | ,6-19-35 | 29.62 | Building |
| 7 | MEDEPALLI NAGENDRAMANI W/o M Kodaiah | TS.NO-133 | Guntur | 6-19-39 | 9.375 | Building |
| 8 | Medepalli Rama Krishna S/o M Kodaiah | TS.NO-133 | Guntur | 6-19-39/1 | 11.21 | Building |
| 9 | Govindaraju Sasi Devi W/o G Saikrishna Srinivas | TS.NO-133 | Guntur | 6-19-39/1 | 11.21 | Building |
| 10 | Koganti Sandhyarani W/o K Yasodhar | TS.NO-805 | Guntur | 6-19-41 | 28.38 | Building |
| 11 | Koganti Lavanya W/o K Srinivasarao | TS.NO-805 | Guntur | 6-19-41 | 29.67 | Building |
| 12 | Sujatha Chowdary W/o Sapan Chowdary | TS.NO-833 | Guntur | 6-19-61 | 3.46 | Building |
| 13 | Bellapu Papa W/o B Ramesh | TS.NO-512 | Guntur | ,6-19-103 | 16 | Building |
| 14 | Thota.Venkata sivaramakrishna S/o Thota Subbarao | TS.NO-657 | Guntur | 5-98-10 | 43.8 | Vacant (Demolished) |
| 15 | Dechiraju.Kameswari devi W/o Dechiraju.Venkatrao | TS.NO-655 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 16 | Dechiraju.Arunakumari D/o Dechiraju.Venkatrao | TS.NO-655 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 17 | Dechiraju.Srinivasa koundinya S/o Dechiraju.Venkatrao | TS.NO-655 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 18 | Dechiraju.Vasistha S/o Dechiraju.Venkatrao | TS.NO-656 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 19 | Dechiraju.Chandrasekhar prasad S/o Dechiraju.Venkatrao | TS.NO-656 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 20 | Dechiraju.Satyanarayana murthy S/o Dechiraju.Venkatrao | TS.NO-656 | Guntur | 5-98-12 | 15.65 | Building |
| 21 | Purusotthaman Ramakrishna tilak S/o krishnan purushothaman | TS.NO-657 | Guntur | 5-21-8 | 45.11 | Building |
| 22 | Purushottaman kokila W/o krishnan purushothaman | TS.NO-658 | Guntur | 5-21-9 | 8.90 | Building |
| 23 | Rekapalli siva subrahmanyam S/o Bhaskar rao | TS.NO-659 | Guntur | 5-21-9 | 45.11 | Building |
| 24 | Mandapati .Venkata Ramakrishna Rao S/o Mandapati Venkata Narayana Rao | TS.NO-991 | Guntur | 5-98-14, 5-98-15 | 74.14 | Vacant (Demolished) |
| 25 | Sayed. Osman Ali Hazare S/o Sayed Mahmood | TS.NO-609 | Guntur | 5-98-16/1 | 12.96 | Building |
| 26 | Shaik Ayesha W/o Mohammed khaleel | TS.NO-609 | Guntur | 5-21-12 | 13.86 | Vacant (Demolished) |
| 27 | Mattupalli.Ramkiran S/o Mattupalli vekata satyanarayana | TS.NO-607 | Guntur | 5-98-24 | 10.30 | Building |
| 28 | Mattupalli.Chakradhar S/o Mattupalli vekata satyanarayana | TS.NO-607 | Guntur | 5-98-24 | 10.30 | Building |
| 29 | Tummalapalli Geetha D/o Majety. Panduranganath | TS.NO-118 | Guntur | 5-98-31 | 4.25 | Building |
| 30 | Tiruvidula Lakshmi sujatha W/o Tiruvidula.Chandara sekhar | TS.NO-985 | Guntur | 5-98-27 | 9.33 | Building |
| 31 | Tiruvidula.Chandra sekhar S/o Nagendrao | TS.NO-985 | Guntur | 5-98-27 | 4.66 | Building |
| | **AT AGRAHARAM MAIN ROAD** | | | | | |
| 1 | Gunturu Subba Rao W/o Moshe | TS No.5 | Guntur | 26-17-117 | 50.16 | ACC |
| 2 | Shaik Kalesha Vali S/o Masthan Saheb | TS No.5 | Guntur | NA | 56.58 | RCC |
| 3 | Mohammad Ayub Sabir S/o Mohammad Moosa | TS No.5 | Guntur | NA | 131.40 | Vacant |
| 4 | Mutukuri Eswara Rao S/o Koteswara Rao | TS No.5 | Guntur | 26-19-122 | 18.31 | RCC |

అందువలన పై పేర్కొన్న టిడిఆర్ బాండు జారీ చేయు విషయమై గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయము నుండి ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుండి 07 రోజులలోపు తమ అభ్యంతరాలు /సూచనలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని తెలియజేయడమైనది మరియు పైన పేర్కొన్న టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయబడుతుంది.

**కమీషనర్**
**గుంటూరు నగరపాలక సంస్థ**

## నరసాపురం-మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల నూతన రైలు మార్గాల ఏర్పాటుతోనే

# తీరప్రాంత అభివృద్ధి సాధ్యం

**-మచిలీపట్నం-రేపల్లె మార్గం ఏర్పాటుకు రూ.2200 కోట్ల అంచనా**

**-డిపిఆర్ దశలో రేపల్లె-బాపట్ల రైలు మార్గం**

**-మచిలీపట్నం పోర్టుకు నూతన రైలు మార్గాలు అనుసంధానం**

**రేపల్లె-ప్రభాతవార్త**

కృష్ణా,బాపట్ల జిల్లాల తీరప్రాంతాల అభివృద్ధి నెరవేరాలంటే రైల్వే ప్రాజెక్టులు కార్యరూపం దాల్చితేనే సాధ్యపడుతుంది.మచిలీపట్నం-రేపల్లె,రేపల్లె-బాపట్ల నూతన రైల్వే మార్గాలను ఏర్పాటు చేయాల్సి వుంది.ఈ వ్యవహారంపై మచిలీపట్నం,బాపట్ల పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి,తెన్నేటి కృష్ణప్రసాద్‌లు ప్రయత్నిస్తున్నారు.అయితే కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే,నూతన రైల్వేలైన్ నిర్మాణానికి డిపిఆర్ తయారీ అంశాలపై ఆమోదం









తెలిపినప్పటికీ కార్యాచరణ ఎప్పటికి సాధ్యపడుతుందోననే సందేహాన్ని ప్రజలు వెలుబుచ్చుతున్నారు.దశాబ్దాల తరబడి చిరకాలవాంఛగా మిగిలిన నూతన రైలు మార్గాల వ్యవహారంలో ప్రజాప్రతినిధుల హామీల వ్యవహారమే అందుకు కారణం.తీరం వెంబడి మచిలీపట్నం,నిజాంపట్నం హార్బర్లు ఉన్నాయి.ప్రధానంగా మత్స్య సంపద ఎగుమతులకు ప్రాధాన్యత ఉంది.వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులు పండించే దిగుబడుల ఎగుమతులకు రవాణా సౌకర్యాలు గణనీయంగా పెరగాలి.నూతన రైలు మార్గాలు ఏర్పడితే రైళ్ళ రవాణా ఎగుమతులకు ఆస్కారం ఏర్పడుతుంది.ప్రయాణీకులకు రైలు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి.మచిలీపట్నం-రేపల్లె రైలు మార్గానికి సంబంధించి క్షేత్రస్థాయి సర్వే పూర్తయింది.డిపిఆర్ తయారీ దశలో ఉందని చెబుతున్నారు.45.8 కి.మీ దూరానికి సంబంధించిన ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చాలంటే రూ.2,200 కోట్ల నిధులు అవసరమవుతాయని రైల్వే శాఖ ప్రాథమిక అంచనా వేసింది.మచిలీపట్నం పోర్టు నుండి ప్రయాణ దూరం తగ్గడమే కాకుండా గుంటూరు-రేపల్లె-మచిలీపట్నం సెక్షన్ల మధ్య ప్రయాణ సౌకర్యాలు ఏర్పడతాయని దివి సీమ ప్రజలు భావిస్తున్నారు.కృష్ణా జిల్లాలోని పులిగడ్డ,ప్రస్తుత బాపట్ల జిల్లాలోని పెనుమూడి మధ్య 3 కి.మీ వంతెనను కృష్ణానదిపై రూ.71 కోట్ల వ్యయంతో నిర్మించారు.216 కోస్తా జాతీయ రహదారి మార్గం ఇటు వెళ్ళిన కారణంగా 100 కి.మీ దూరం కలిసివచ్చే పరిస్థితి ఏర్పడింది.కేవలం 11 నెలల వ్యవధిలోనే రహదారి వంతెన నిర్మాణం పూర్తి చేశారు.మచిలీపట్నం-రేపల్లె రైలుమార్గానికి సంబంధించి కృష్ణానదిపై రైలు వంతెన నిర్మాణం చేపట్టాలి.రైల్వే వంతెన నిర్మాణాన్ని శరవేగంగానే పూర్తి చేసేందుకు వీలుంటుంది.ప్రత్యామ్నాయ రైలు మార్గం ఏర్పడితే విజయవాడ రైల్వే జంక్షన్‌పై రైళ్ళ ట్రాఫిక్ తగ్గుతుంది.కోల్‌కతా నుండి చెన్నై వైపు వెళ్ళే రైళ్ళు విజయవాడ వెళ్ళకుండా మచిలీపట్నం చేరుకుని మచిలీపట్నం-రేపల్లె నూతన మార్గం నుంచి తెనాలికి చేరుకుని గమ్యం చేరుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.డిపిఆర్ రూపకల్పనలో ప్రాజెక్టు పరిధికి సంబంధించి రూట్ మ్యాప్టోపోగ్రాఫికల్ సర్వే,మట్టి నమూనాల పరీక్ష,వంతెనలు, టన్నెల్స్,ట్రాక్ వంటి సాంకేతిక వివరాలు,ప్రాజెక్టు నిర్మాణం,నిర్వహణ, వ్యయం,ఆదాయం వంటి ఆర్థికపరమైన అంచనాలు, ప్రాజెక్టు పూర్తిచేయడానికి అవసరమయ్యే సమయం,రైలు మార్గం ఏర్పాటుకు అవసరమైన భూమి,అనుమతులు వంటి అంశాలను సిద్ధం చేస్తారు.శాటిలైట్ చిత్రాలు,డ్రోన్ ఫొటోగ్రామెట్రీ, లిడార్ సాంకేతికతల కోసం డిపిఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుంది.రైల్వే ప్రాజెక్టు పనులను సవ్యంగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి సమగ్ర నివేదికను రూపొందిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మచిలీపట్నం-రేపల్లె మార్గం కీలకమైన ప్రాజెక్టుగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. నర్సాపురం- మచిలీపట్నం మధ్య 76 కి.మీ,మచిలీపట్నం-రేపల్లె మధ్య 45.8 కి.మీ దూరం,రేపల్లె-బాపట్ల మధ్య 46 కి.మీ దూరం రైల్వే లైన్లు ఏర్పడితే 70 కి.మీ ప్రయాణ దూరం కలిసివస్తుంది.ే ంపల్లె-బాపట్ల రైలు మార్గాన్ని నగరం,నిజాంపట్నం, చెరుకుపల్లి,పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాల మీదుగా జిల్లా కేంద్రమైన బాపట్ల వద్ద విజయవాడ-చెన్నై రైలు మార్గంలో కలిపే విధంగా కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉంది.ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు.భవిష్యత్‌లో రేపల్లె,బాపట్ల,మచిలీపట్నం రైల్వే స్టేషన్లు జంక్షన్స్‌గా మారనున్నాయి.రేపల్లె-తెనాలి బ్రాంచ్ రైలు మార్గంలో రెండో లైన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.మచిలీపట్నం-రేపల్లె,రేపల్లె-బాపట్ల నూతన రైలు మార్గాల ఏర్పాటులో భాగంగా విద్యుద్దీకరణ పనులు కూడా చేపడితే కోల్‌కతా-చెన్నై మధ్య ఎక్స్‌ప్రెస్,సూపర్‌ఫాస్ట్ రైలు సర్వీసులకు సౌకర్యవంతంగా ఉంటుంది.వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించాల్సి ఉంటుంది.ముందుగా మచిలీపట్నం-రేపల్లె రైలు మార్గాన్ని పూర్తిచేయగలిగితే రేపల్లె నుంచి తెనాలి జంక్షన్‌కు ప్రయాణించి తిరుపతి,చెన్నై ప్రాంతాలకు సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది.డిపిఆర్ దశలో రేపల్లె-బాపట్ల రైలు మార్గం ఉంది.1916 సంవత్సరంలో రేపల్లె-గుంటూరు బ్రాడ్‌గేజ్ సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలు ప్రారంభమయ్యాయి.అప్పటి మద్రాస్,దక్షిణ మహారాష్ట్ర రైల్వే పరిధిలో రేపల్లె-గుంటూరు రైలు మార్గం ఉండేది.ప్రస్తుతం గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఉంది.కోస్తా తీర ప్రాంతంలో నరసాపురం-మచిలీపట్నం, మచిలీపట్నం-రేపల్లె ,రేపల్లె-బాపట్ల రైలు మార్గాలు ఏర్పడితే రైలు ప్రయాణం, రైలు రవాణా సౌకర్యాలు మెరుగుపడి రైల్వే శాఖకు ఆశించిన ఆదాయం,ప్రయాణీకులకు,వ్యాపారులకు ప్రయోజనం చేకూరగలదు.

# తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**నగర కమిషనర్ కే.మయూర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 6 ( ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో కార్పొరేషన్ కు చెందిన రిజర్వాయర్ల నుంచి కుళాయిల ద్వారా ప్రజలకు కలుషితమైన త్రాగునీరు సరఫరా జరిగితే సంబంధిత ఏఈలు అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కే.మయూర్ అశోక్ హెచ్చరికలు జారీ చేశారు. నగర ప్రజలకు అందించే తాగునీరు ఎప్పటికప్పుడు పరీక్ష చేసి క్వాలిటీతో సరఫరా చేసేందుకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.



నగరంలో జరుగుతున్న తాగునీటి సరఫరాకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శుక్రవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కృష్ణా బ్యారేజ్ నుంచి వచ్చే ముడి నీరు శుద్ధి చేశాక స్వచ్ఛమైన సాగునీరు కార్పొరేషన్ ద్వారా రిజర్వాయర్ల నుంచి కుళాయిల ద్వారా ప్రజలకు నిత్యం తరపున జరుగుతుందని, అటువంటి తాగునీరు సరఫరా సమయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయాల ఎమినిటీ కార్యదర్శులు, రిజర్వాయర్లలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు ప్రతిరోజు 10 శాంపిల్స్ తీసి రిజిస్టర్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి సరఫరా కు సంబంధించి ఇటీవల విడుదల చేసిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ( ఎస్ఓపి) పై ఇంజనీరింగ్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కమిషనర్ చర్చించారు. ఈ నిబంధనలు అతిక్రమించి నగరంలో కలుషిత తాగునీరు సరఫరా అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి సచివాలయాల పరిధిలో సోమవారం నుంచి శ్యాం పిల్స్ నమోదు వివరాలు ఏపీ సి ఎం ఎం యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. తాగునీరు సరఫరా పైప్ లైన్లు లీకులు ఎక్కడైనా లీకులు ఉంటే తక్షణమే మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా డ్రైన్లలో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంత దూరం ఉంటే అంతవరకు పూడికతీత పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేయాలని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వర్షం పడినప్పుడు లోతట్టు ప్రాంతాల ముంపుకు గురైన సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. ప్రజలు కూడా వారి ఇళ్లల్లో ఫిల్టర్ ప్లాంట్లు, ఆరో ఫిల్టర్ ప్లాంట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. నిల్వ ఉంచుకునే నీటిలో దుమ్ము ధూళి పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పాత్రలను శుభ్రం చేసుకునేలా ఉండాలని సూచించారు. ప్రజలు కార్పొరేషన్ నుంచి తాగునీరు సరఫరా పై గమనించి ఎటువంటి లోపాలు ఉన్న, మురుగునీరు సరఫరా అవుతున్న, నీరు వాసన వస్తున్న వెంటే 08632345103



కార్పొరేషన్ ఫిర్యాదుల కాల్ సెంటర్ కు సమాచారం ఇవ్వాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ లు, డిఈలు, ఏఈలు, వాటి సచివాలయాల ఎమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి రెండేళ్ల అభివృద్ధి

# నివేదిక ఆవిష్కరణ

**తెనాలి టౌన్, మార్చి6,(ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తన ఆధ్వర్యం లోని శాఖల అభివృద్ధి కార్యక్ర మాలపై రాష్ట్ర వ్యాప్తంగా రూపొం దించిన నివేదికలో భాగంగా,తెనాలి నియోజక వర్గ అభివృద్ధి నివేదికను మంత్రి నాదెండ్ల మనోహర్‌కి అంద జేశారు.



గత రెండేళ్ల లో తెనాలి నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు, ప్రజాప్రయోజన పథకాల వివరాలు ఈ నివేదికలో పొందుపరిచారు. తెనాలి నియోజకవర్గం పరిధిలో మొత్తం రూ.168 కోట్లు వెచ్చించి చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. అందులో పల్లెపండగ1.0 కింద రూ. 3.80 కోట్లతో 37 సీసీ రోడ్లు, 44 గోకులాలు,4 ఫారం పాండ్స్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా16. 78 ఎకరాల్లో పండ్ల తోటలు కూడా నాటినట్టు చెప్పారు. పల్లెపండగ 2.0లో రూ.53.59 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు.జల్ జీవన్ మిషన్ కింద రూ.103.87 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలియజేస్తూ,వివరాలతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు.

# విద్యా సంస్థలు- పరిశ్రమల మధ్య తత్సంబంధాలు ఉండాలి

## - తద్వారానే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల వృద్ధి - మాజీ డిజిపి మాలకొండయ్య

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి6, ప్రభాతవార్త: ఏఎన్‌యు గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అకడమిక్- ఇండస్ట్రీ సమ్మిట్ రెండవ రోజు విదేశీయులను ఆకట్టుకుంది. ఇటలీ, యూకె, దుబాయ్, యుఎస్‌ఏ, జపాన్‌లనుంచి పలువురు ప్రతినిధులు వర్సిటీకి వచ్చి సమ్మిట్‌ను తిలకించారు. ఈ సమ్మిట్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న మాజీ



డిజిపి మాలకొండయ్య మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల వృద్ధిచెందాలంటే వాటికి విద్యా సంస్థలతో తత్సంబంధాలు ఉండాలని సూచించారు. ఇటువంటి సమ్మిట్‌ల ద్వారా విద్యార్థులకు నైపుణ్యాల పెంపుపై అవగాహన పెరుగుతుందన్నారు. మూస పద్ధతిని వీడి ప్రయోగాత్మక బోధనకు అధ్యాపకులు చొరవ చూపాలన్నారు. విజయవాడలోని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామిజి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంవైపు పయనించాలన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి, ప్రస్తుత పరిశ్రమల ప్రతినిధి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువు సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఎల్‌ఎల్‌సి పరిశ్రమల ప్రతినిధి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా వర్సిటీ విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. యూకె లోని ఎన్‌టిఆర్ బయో సెన్సర్స్ సిఇఓ ఆండ్రియో గ్రే మాట్లాడుతూ ఈ సమ్మిట్‌తో యూనివర్సిటీ- ఇండస్ట్రీ మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి, వర్సిటీ ఇటువంటి సమ్మిట్‌లు నిర్వహిస్తుందన్నారు. అనంతరం ఇండియా డ్రోన్ అకాడమి డ్రోన్ ప్రదర్శన ఆకట్టుకుంది. సమ్మిట్ కన్వీనర్ ఆచార్య పి.పద్మావతి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, డైరెక్టర్లు ఆచార్య లింగరాజు, ఆచార్య మురళీమోహన్, కోశాధికారి ఆచార్య త్రిమూర్తిరావు, సిడిఇ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, సిడిసి డీన్ రవికుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌కుమార్ తదితరులు ఈ సమ్మిట్‌ను పర్యవేక్షించారు.

# సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి

## మున్సిపల్ వర్కర్స్ రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన సిఐటియు పట్టణ కన్వీనర్ జె రాజకుమార్

**సత్తెనపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మున్సిపల్ వర్కర్స్ రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి హయాంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తూ ఉండగా సమ్మె శిబిరాలకు ఎన్ డి ఏ కూటమి నాయకులు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. మున్సిపల్ కార్మికులు నిరంతరం చెత్తాచెదారం మలినాలు శుభ్రం చేస్తూ పట్టణాలను మరియు పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉన్నారంటే, దానికి మున్సిపల్ కార్మికులే ప్రధాన కారణమని అటువంటి వారికి కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాల పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు చనిపోతే వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పిఆర్సి అమలు చేయాలని మట్టి ఖర్చులకు రు.20,000/ ఇవ్వాలని మున్సిపల్ కార్మికులని పర్మినెంట్ చేయాలని పరిరక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ లు రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం నుండి సత్తెనపల్లి పట్టణంలో రిలే దీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వంగిపరపు చంద్రకళ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రజా సంఘాల కలుపుకొని ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ మేడి సత్యవతి, చిలక సునీత, రూతుమ్మ,నాగమ్మ ,తన్నీరు సీత, అచ్చమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో 2026 మార్చి 16 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సంబంధించి సమావేశాన్ని శుక్రవారం స్థానిక పిఎన్సి అండ్ కేఆర్ పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చే నియమించబడిన చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ అడిషనల్ ఆఫీసర్లు శిక్షణలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరీక్షలకు




హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ఎండలు అధికంగా ఉండటం వలన అందుబాటులో అవసరమైన అంత మేరకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షల రాసే గదుల్లో పూర్తిస్థాయిలో వెలుతూ ఉండే విధంగా చూడాలని, ఫ్యాన్లు, ఇతర ఫర్నిచర్, మెడికల్ కిట్లు కచ్చితంగా అక్కడ ఉండాలన్నారు. ఈనెల 13, 14 తేదీలలో పరీక్ష పత్రాలను డిపాజిటింగ్ చేయడం ఉంటుందన్నారు. అదేవిధంగా ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇస్తామన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాలలో 26 515 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ షేక్ సుభాని, వి. ఏసుబాబు, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి వెంకటరమణ, అధికారులు ఐ కృష్ణా నాయక్, ఆర్ గోవిందరాజులు, సెల్వ రాజు,శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల దీక్షలు

**నకరికల్లు,మార్చి 6 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఒప్పందాలను అమలు చేయాలని, 12వ పిఆర్సి అమలుచేసి దాని ప్రకారం వేతనాల పెంచాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మే వేతనాలు చెల్లించాలని 62 సంవత్సరములకు వయపరిమితి పెంచాలన్నారు.రిటైర్డ్ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్లతో నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈరోజు మహిళలు రిలే దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్షలను మున్సిపల్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి సిలార్ మసూద్ ప్రారంభిస్తూ మున్సిపల్ కార్మికుల గత రెండు సంవత్సరముల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయకుంటే మరో సారి సమ్మెకు మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని అంతవరకు తెచ్చుకోకుండా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ డి శివకుమారి సాయంత్రం ఐదు గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని చట్టం ప్రకారం పని ప్రదేశాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు ఏమి కల్పించడం లేదని దీనివల్ల మహిళలు పని ప్రదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులకు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిరోజు దీక్షలో గూడా సామ్రాజ్యం బి వెంకటరమణ ఏ పద్మ జి ఆదిలక్ష్మి బి నాగమల్లేశ్వరి టి దేవి పి రమణ కే రమాదేవి జి మంగమ్మ కె అఖిల ఏ మార్తమ్మ లు రిలే దీక్షలో పాల్గొన్నారు వీరికి సంఘీభావంగా మున్సిపల్ యూనియన్ నాయకులు సోమశేఖర్ కాసిం జీవరత్నం పి జాన్ వీరకుమార్ ఎలీషా నరసింహారావు ఆదీయ నాగేశ్వరరావు తదితరులు మద్దతుగా దీక్షా శిబిరంలో కూర్చోవడం జరిగింది.

# తులసి సీడ్స్ ఫ్యాక్టరీను సందర్శించిన కె.ఎల్.యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**గుంటూరు, మర్చి 6,ప్రభాతవార్త :** కె.ఎల్. విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ బి.ఎస్.సి. 3వ సంవత్సరం




చదువుతున్న 110 మంది విద్యార్థులు తమ పారిశ్రామిక సందర్శనలో భాగంగా గురువారం నాడు తులసి సీడ్స్ ఫ్యాక్టరీ ని సందర్శించారు. విద్యార్థులు తులసి సీడ్స్ లో జెర్మినేషన్, సీడ్ ప్రాసెసింగ్, ట్రీట్మెంట్, ప్యాకింగ్, ల్యాబ్ టెస్ట్, క్వాలిటీ టెస్టింగ్ తదితర విభాగాలను సందర్శించారు. ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో క్రొత్త వంగడాలను సృష్టించడం లో జీవ సాంకేతిక శాస్త్ర ప్రాముఖ్యత గురించి తెలుకున్నారు ..బీటీ ప్రత్తి విత్తనాలు వల్ల రైతులకు వచ్చే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు .కె.ఎల్. యూనివర్సిటీ, వ్యవసాయ కళాశాల తరపున అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎమ్.నాగరాజ్. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా.జి.సురేష్, డా.ఎన్.పద్మావతి, డా.పి.నాగార్జున, డా. ఎమ్.సాయి కుమార్, డా. కె.సుధామణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాదీ లాగే వ్యవసాయ కళాశాల విద్యార్థులు అనుభవ పూర్వకమైన విజ్ఞానం కోసం తులసి సీడ్స్ ఫ్యాక్టరీని సందర్శించటం జరిగిందని తులసి సీడ్స్ యాజమాన్యం వారు మరియు సిబ్బంది తమ విద్యార్థులకు ఈ విషయంలో సంపూర్ణ సహకారం అందించారని.తెలిపారు. విద్యార్థులకు ఈ అవకాశాన్ని అందించిన తులసి సీడ్స్ చైర్మన్ శ్రీ తులసి రామచంద్ర ప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తులసి యోగిష్ చంద్ర లకు వారు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ తమ కోర్సుకు సంబంధించిన విజ్ఞానాన్ని అందించటంలో తులసి సీడ్స్ సందర్శన తమకు ఎంతో ఉపయోగపడిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అకడమిక్ సమ్మిట్‌లో ఆకట్టుకున్న డ్రోన్ ప్రదర్శన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి6, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో జరుగుతున్న అకడమిక్ సమ్మిట్ 2026లో రెండవ రోజు శుక్రవారం డ్రోన్ ప్రదర్శన ఆకట్టుకుంది. ఇండియా డ్రోన్ కంపెనీ సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం సింథటిక్ ట్రాక్ గ్రౌండ్‌లో డ్రోన్ ప్రదర్శన జరిగింది. డ్రోన్ ద్వారా స్ప్రే చేయడం, వర్సిటీ 50ఏళ్ళ గోల్డెన్ జూబ్లీ ప్రత్యేక లోగోను లిఫ్ట్ చేయడం జరిగింది. వాటిని తిలకించిన ఇంజనీరింగ్, వ్యాయామ కళాశాల విద్యార్థులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. సినిమాల్లో, టీవీషోలలో డ్రోన్‌ను చూసిన విద్యార్థులకు లైవ్‌లో డ్రోన్ విన్యాసాలను ప్రదర్శించిడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. డ్రోన్ నిర్వహణపై ఎంఓయు జరిగితే అందులో చేరి నైపుణ్యాలు నేర్చుకోవాలనే ఆసక్తిని వ్యక్తపరిచారు. వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్‌లు డ్రోన్ ఆపరేటింగ్ చేసి విద్యార్థులను అలరించారు. వర్సిటీలో డ్రోన్



టెక్నాలజీపై త్వరలో ఒక విధానం రూపొందిస్తామని రెక్టార్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సమ్మిట్ డైరెక్టర్ ఆచార్య లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, అధ్యాపకులు పూర్ణచంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపిలావు,జిడిసిసి చైర్మన్ మక్కెన

**సత్తెనపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణ కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన పల్నాడు జిల్లా హార్టికల్చర్



జిల్లా అధికారి ఇంటూరి వెంకట్రావుగారి కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు హాజరయ్యారు.

# పాశ్యావులవారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

**రాజుపాలెం, మార్చి 6, ప్రభాతవార్త:** రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామంలో పాశ్యావుల కోటేశ్వరరావు సీతామహాలక్ష్మి



గార్ల కుమారుడు నరసింహారావు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి తల్లిదండ్రులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి రాజసులోచన .ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల చంద్రమోళి రాజేశ్వరి మాజీ ఎంపీపీ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్వర్లుగారు, పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డిగూడెం భాషాగారు,నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# శంకరభారతిపురం జడ్పీ పాఠశాలలో అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

**రొంపిచర్ల, మార్చి 6 ప్రభాతవార్త :** స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులు విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని అగ్ని ప్రమాదాలపై నిర్వహించారు. మండలంలోని లింగంగుంట



గ్రామం నందు శంకర్ భారతి జడ్పీ హైస్కూల్ లో ఆ శాఖ సిబ్బంది మాక్ డ్రిల్లును అగ్ని ప్రమాదాల గురించి వివరిస్తూ ప్రదర్శించారు. హెచ్ఎం ఎం.పార్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రమాదాలకు సంబంధించి స్కూల్ పిల్లలందరికీ కూడా అవగాహన కల్పించారు. ఫైర్ ఎన్ని రకాలు వాటికి ఏ ఎక్విమెంట్ వాడతారు తెలియజేశారు. మీ ఇళ్లల్లో ఫైర్ జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవలెను వివరించారు. ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు, నాగులు మరియు కృష్ణమూర్తి,పి.వి వెంకటేశ్వరరావు, బి. వి వెంకటేశ్వరరావు, ప్రశాంత్ రెడ్డి, సాంబశివరావు, సిబ్బందితో ఈరోజు ఫైర్ మాక్ డిల్ నిర్వహించడం జరిగింది.

# ఇన్ స్పైర్ అవార్డు స్కీమ్‌కు విద్యార్థుల ఎంపిక

**రొంపిచర్ల, మార్చి 6 ప్రభాతవార్త: :** మండలంలోని వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇన్ స్పైర్ అవార్డు స్కీమ్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి 9వ తరగతి విద్యార్థి ఓ. కృష్ణవేణి స్మార్ట్ పెస్ట్ డిటెక్షన్, 8వ తరగతి విద్యార్థి పి.అఖిల స్మార్ట్ హోం సేఫ్టీ మానిటర్ లలో ఇన్ స్పైర్ అవార్డు స్కీమ్ కు ఎంపికయ్యారన్నారు. అనంతరం ఆ స్కీమ్ కు ఎంపికైన విద్యార్థులను, వారిని ప్రోత్స హించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శివరామకృష్ణారావు, జి.వి.కృష్ణారెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, కె.విజయ ప్రసూన, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ పైకప్పున ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

## -పట్టించుకోని అధికారులు

చెరుకుపల్లి, మార్చి 6, ప్రభాతవార్త : మండలంలోని కామినేని వారి పాలెంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పైకప్పు పై విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని గ్రామస్తులు, భక్తులు



శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. కాస్త బలమైన గాలులు వీచినప్పుడల్లా పై ఐరన్ రేకుకు తగిలి షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని విషయాన్ని పలుమార్లు సంబంధిత ,విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు రేకులకు తగలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పలుమార్లు పంచాయతీ, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని అయినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోయారు. గత రెండు రోజులు విద్యుత్ వైర్లు రేకులకు తగలడం వల్ల కొద్దిపాటి మంటలు వ్యాపించాయని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదం జరగకముందే విద్యుత్ తీగలు గుడి రేకులకు తగలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని భక్తులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డాలీ పాప మృతి బాధాకరం : మాజీ మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** ఎఎంజి ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ గారి కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) మృతి పట్ల మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గురువారం పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్‌లో ఉన్న నిరీక్షణ హోమ్‌లో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. డాలీ పాప మృతి కుటుంబ సభ్యులకు



మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వ్యక్తిత్వ వికాసం పై అవగాహన

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట లోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో ఎస్టీఇపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాల గురించి ప్రెస్ మీట్



నిర్వహించారు. ఈ సందర్భంగా స్టెప్ రాష్ట్ర సమన్వయ కర్త డా. ప్రతూష్య సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రెస్ మీట్ నిర్వహించిన ప్రధాన ఉద్దేశ్యం చిలకలూరిపేట మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులను ఈ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం అని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించనున్న రెండు ముఖ్యమైన శిక్షణ కార్యక్రమాలను ఆయన వివరించారు. అందులో భాగంగా 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం మే 01వ తేదీ నుండి మే 15వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం మే 20వ తేదీ నుండి జూన్ 05వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ శిక్షణ కార్యక్రమాలలో విద్యార్థులకు మోటివేషన్, పాజిటివ్ థింకింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, చదువులో ఏకాగ్రత పెంపు, లక్ష్యసాధన విధానాలు వంటి అంశాలపై మార్గదర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీ, సోషల్ మీడియా వంటి ప్రభావాల వల్ల చదువులో ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, మంచి లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.ఈ పత్రికా విలేఖర్ల సమావేశం లో సమన్వయకర్త డా. ప్రతూష్య సుబ్బారావుతో పాటు , రోటరీక్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, రోటరీ సభ్యులు గల్లా సాంబశివరావు, ఈదర గిరీష్ బాబు, గోగినేని నాగేశ్వరరావు, డా. ఏం. శ్రీనివాసరావు,, యం. రామకృష్ణ, అడపా రవి, తమీమ్ అహ్మద్ ( మాస్టర్ మైండ్స్ స్కూల్) తదితర నిర్వాహకులు పాల్గొని కార్యక్రమం వివరాలను మీడియాకు తెలియజేశారు. చిలకలూరిపేట మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సమన్వయ కర్త డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు కోరారు.

# వివాహిత ఆత్మహత్య

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్, భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత పురుగుల మందు (ఎలుకల పేస్టు) తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిలకలూరిపేట మండలంలోని కట్టుబడివారి పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మక్కే తిరుమల (28) అనే మహిళకు, వీరంజనేయులుతో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కొంతకాలంగా భర్త వీరంజనేయులు ఆమెను అనుమానిస్తూ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఈ వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురైన తిరుమల, గత నెల 28వ తేదీ (28.02.2026) సాయంత్రం 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో శీతల పానీయంలో ఎలుకల



పేస్టు కలుపుకొని తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను గమనించి వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరులోని జి.జి.హెచ్ కు తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ తిరుమల గురువారం మరణించింది. మృతురాలి తల్లి తాటికొండ శివపార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. భర్త వేధింపుల వల్లే తన కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, దర్యాప్తు ప్రారంభించారు.

# మారిటైమ్ చైర్మన్ దామచర్ల జన్మదిన వేడుక

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీదామచర్ల సత్య పుట్టినరోజు సందర్భంగా, విజయవాడ నగరంలోని, లైమ్ ట్రీ హోటల్ నందు జరుగుచున్న వారి జన్మదిన వేడుకలకు హాజరై, మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# వివాహ వేడుకకు హాజరైన అంబటి మురళీకృష్ణ

**సత్తెనపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** వైఎస్ఆర్సిపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సత్తెనపల్లి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గొలమారి వెంకటరామిరెడ్డిగారి రెండవ కుమార్తె కవితా రెడ్డి వివాహ ఆహ్వానాన్ని మన్నించి ఒకరోజు ముందే చాగంటి వారి పాలెం గ్రామంలోని గొలమారి వెంకటరామిరెడ్డి గారి నివాసానికి వెళ్లి



వధువు కవితా రెడ్డిని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అలానే పార్టీ నాయకులు చాగంటి వారి పాలెం వైస్ సర్పంచ్ అన్నపరెడ్డి రంగారెడ్డి గారు సర్పంచ్ పీలా గాయత్రి లక్ష్మయ్య మాజీ సర్పంచ్ మధిర రామకృష్ణారెడ్డి మాజీ వైస్ సర్పంచ్ చెక్కర లక్ష్మి రెడ్డిగారు మాజీ వార్డు మెంబర్ మధిర సుబ్బారెడ్డి, ఉండేల రామకృష్ణారెడ్డి, పూజలు జగదీష్ యాదవ్ పలుగురు పాల్గొన్నారు.

# కట్టమూరు ఆంజనేయస్వామి ఆలయ పైకప్పు నిర్మాణానికి కోడెల శివరామ్ విరాళం అందజేత

**సత్తెనపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం కట్టమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఆలయ ధర్మకర్త ఆహ్వానం మేరకు గుడి నిర్మాణానికి



ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావుగారిపేరు మీద విగ్రహం పైకప్పు నిర్మాణం కోసం విరాళం అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్. శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ద్వారా ఆ విరాళాన్ని దేవస్థానం ధర్మకర్త ఎం. మధుసూదన్ రావు కి అందజేయడం జరిగింది.

# చట్టసభల్లో విద్వేషం రగిలించే విధంగా కుల మతాల ప్రస్తావన చేయడం విచారకరం

**గుంటూరు కల్చరల్,మార్చి 6,ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి గురించి,సమస్యల పరిష్కారం గురించి చర్చించాల్సిన చట్టసభల్లో విద్వేషం రగలించే విధంగా కులమతాల ప్రస్తావన చేయడం విచారకరమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.లడ్డూపేరుతో మత రాజకీయాలు చేసి రాష్ట్ర రాజకీయాలను భ్రష్టుపట్టించవద్దని అధికార,ప్రతిపక్ష పార్టీల వారికి అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.శాసనమండలిలో లడ్డూపై జరిగిన చర్చలో చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తిని ఉద్దేశించి మీరు క్రిస్టియన్ అని సంభోదించడం ద్వారా చట్టసభలను మత రాజకీయాల మయం చేసి భ్రష్టుపట్టించడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దారుణంగా అవమానించటమేనని అవగాహన సంస్థ ఖండిస్తుంది.

## జనగణన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పిలుపునిచ్చారు. నరసరావుపేట లోని ఎంఎఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన మొదటి దశ "గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన్థ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి,



శిక్షణ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి కృతిక శుక్లా మాట్లాడుతూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. మార్చి 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని పిలుపు నిచ్చారు. "మన గణన - మన భవిష్యత్తు" అనే నినాదంతో జరుగుతున్న ఈ మహా యజ్ఞం దేశ ప్రగతికి దిక్సూచి వంటిదని, సేకరించే ప్రతి అంకె అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది అని స్పష్టం చేశారు. గృహ నిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్, ఇంటర్నెట్ వంటి 33 కీలక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని, సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం చట్టరీత్యా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియా, జిల్లా రెవెన్యూ అధికారి నారదముని, ఆర్డీవో మురళికృష్ణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు చిలకలూరిపేటలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు నిలిపివేత

చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త: పట్టణంలోని టౌన్2 విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. లైన్ల మరమ్మత్తులు మరియు చెట్ల కొమ్మల నరికివేత (ట్రీ కటింగ్) పనుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈఈ (దీనిని) ఆర్. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు రాగన్నపాలెం, అవులదొడ్డి, గుండయ్యతోట, వడ్డెరపాలెం, బొందిలిపాలెం, కేబి రోడ్డు (గడియారం స్తంభం నుంచిడి విశ్వనాధ థియేటర్ వరకు) శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరిసానతమని కావున వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'మండలి'లో ఎమ్మెల్సీ 'మర్రి' కీలక అంశం ప్రస్తావన

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ కీలక అంశాన్ని ప్రస్తావించారు.గ్రామాలు, పట్టణాల్లో చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు, మోటార్



సైకిళ్లు, ఆటోలు మరియు ఇతర చిన్న ట్రాన్స్ పోర్ట్ వాహనాలను నడుపుతున్నారని తెలిపారు. ఈ కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతూ, కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు తీవ్రంగా గాయపడుతూ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం చెల్లించవని, దాంతో కుటుంబాలు సంపాదించే వ్యక్తిని కోల్పోయి మరింత కష్టాల్లో పడుతున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రతి గ్రామంలో సచివాలయాలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఉన్న నేపథ్యంలో వారు వాహన యజమానులతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో లైసెన్స్ లేకుండా లేదా ఇన్సూరెన్స్ లేకుండా నడుస్తున్న వాహనాలను గుర్తించి వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడంతో పాటు ఇన్సూరెన్స్ చేయించాల్సిన అవసరం ఉందని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపకుండా కఠిన నిబంధనలు అమలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇలా చేస్తే ప్రమాదాలు తగ్గడమే కాకుండా, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నూజెండ్ల,మార్చి6,ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవరం గ్రామం స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మహిళా దినోత్సవం,లింగ సమానత్వ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దూపాటి రత్తమ్మ పాల్గొన్నారు. మండలంలోని పాత చెరుకుంపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రాధిక,నాగమణి టీచర్లను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను, పాఠశాల ఆయా,ఎండిఎం వర్కర్,గ్రామంలోని అంగన్వాడీ టీచర్‌లను సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని తెలుపుతూ చిన్ననాటి నుండే బాలికలను,స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండలరావు, ఖాజా మునీర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

**వినుకొండ,మార్చి6,ప్రభాతవార్త:** ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. వినుకొండ పట్టణ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచి మృతుని ఆచూకీ ప్రయత్నించినా ఆచూకీ లభించలేదు. సమాచారం తెలుసుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పోలీసుల అనుమతితో మృతదేహాన్ని



సందర్శించి అనాధ శవాన్ని స్వయంగా స్మశానానికి తరలించి అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు పి.వి సురేష్ బాబు,అధ్యక్షులు పువ్వాడ కృష్ణ, షేక్ అక్బర్ బాషా, గుంటకల అంజి, షేక్.మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ రోడ్డు పనులు పరిశీలన

**వినుకొండ,మార్చి6,ప్రభాతవార్త:** కొండపైన వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థాన కొండ చుట్టూ



గిరి ప్రదక్షిణ రోడ్డు వేగంగా జరుగుతున్నాయి. ఏజీపీ సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ స్వామివారికి చెందిన కొండ చుట్టూ ఉన్న స్థలమునందే ఈ కార్యక్రమం గిరి ప్రదక్షిణ ఉండడం శుభపరిణామన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త పొట్ల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీ లక్ష్మినరసింహస్వామి సేవకులు,గుంటూరు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బాబా సేవకులుజెట్టి శ్రీనివాసరావు,జాజుల మాల్యాద్రి స్వామివారి సేవలో ఉండడం వేల తరబడి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేస్తున్న సేవకులకు కొండపైన కూడా అన్నదాన బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ ఆంధ్ర రీజియన్ జోనల్ చైర్మన్ ఆల శ్రీనివాసరావు,వినుకొండ రోటరీ క్లబ్ మెంబర్షిప్ డైరెక్టర్ బత్తుల శ్రీనివాసరావు, కనువాల వెంకటేశ్వర్లు పిచ్చయ్య మహిళా సేవకులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో మహిళ దినోత్సవ వేడుకలు : కలెక్టర్

**నరసరావుపేట,మార్చి 6, ప్రభాతవార్త :** ఈ నెల 8వ తేదీన అన్ని నియోజకవర్గాలలో చేపట్టే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కోరారు. డి.ఆర్.ఓ, ఆర్.డి.ఓలు, మున్సిపల్ కమిషనర్లు డిఆర్డీఏ, మెప్మా, ఐ.సి.డి.ఎస్ పిడిలు, వివిధ జిల్లా శాఖల అధికారులతో ఈ నెల 8 న జిల్లా కేంద్రంతోపాటు, అన్ని నియోజకవర్గాలలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఈ నెల 8 న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమానికి 3 వేల మంది మహిళలు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రం తోపాటుగా నియోజకవర్గాలలో మహిళ దినోత్సవం



కార్యక్రమాలు నిర్వహించాలని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి మినిట్స్ తయారు చేయాలని ఐ సి డి ఎస్ పిడిని ఆదేశించారు. మెప్మా, డిఆర్డీఏ, ఐ సి డి ఎస్ పిడీలు మూడు వేల మంది మహిళలను సమకూర్చలని ఆదేశించారు. స్త్రీ శక్తి మహిళ యాప్, మహిళ పోలీస్, డిఆర్డీఏ, మెప్మా, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డి యం హెచ్ ఓ ను ఆదేశించారు. డిఆర్డీఏ మెప్మా ద్వారా మెగా చెక్కును పంపిణీ చేయాలని పీడీలను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి లో నిర్వహించే ప్రోగ్రాం లో ముఖ్యమంత్రి పాల్గొనున్న కార్యక్రమం లైవ్ ఉంటుందని తెలిపారు. జిల్లాలోని యం పి, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. మహిళ పారిశ్రామిక వేత్తలను సన్మానించడానికి, వారి విజయ గాథలను వారే వివరించేలా ఏర్పాట్లను చేయాలని డి.ఆర్.డి.ఏ పి.డి కు సూచించారు. అలాగే డి.ఆర్.డి.ఏ, మెప్మా, సంక్షేమ శాఖలు, పరిశ్రమల శాఖ, పోలీస్, శాఖల ద్వారా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా మహిళలకు అందించే పథకాలకు సంబంధించిన వనరుల పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు.

## సైబర్ మోసాలపై కృష్ణవేణి విద్యార్థుల 2కె వాక్

### -ర్యాలీని ప్రారంభించిన సీఐలు ఫిరోజ్,లోకనాథం

**నరసరావుపేట టౌన్,మార్చి 6 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు రామిరెడ్డిపేట లోని కృష్ణవేణి మహిళా డిగ్రీ కళాశాల నుండి చిలకలూరిపేట రోడ్డులోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల వరకు 2కే వాక్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. వన్ టౌన్ సిఐ ఫిరోజ్, ట్రాఫిక్ సిఐ లోకనాథం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. నేటి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే 2కె వాక్ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. సాంకేతికతను వినియోగించుకునే క్రమం లో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్పోను ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు మరియు డైరెక్టర్ కొమటినేని నాసరయ్య ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ప్రయోగాలు, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ సందడి చేశాయి. వీటితో పాటు టెక్నికల్, నాన్‌టెక్నికల్ గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు మరియు అధ్యాపకులు



ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో మహిళల కోసం ఓపెన్ హౌస్

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం "ఓపెన్ హౌస్" ను పల్నాడు జిల్లా పోలీసులు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా



దినోత్సవం పురస్కరించుకొని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట పోలీసు ప్రధాన కార్యాలయం, పల్నాడు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో సిఐ అండ్ ఎస్సై "మహిళా దినోత్సవ వారోత్సవాలను" ఘనంగా నిర్వహిస్తున్నారు. నేడు పల్నాడు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లలో విద్యార్థినుల కోసం "ఓపెన్ హౌస్" ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు పోలీస్ స్టేషన్‌లోని విభిన్న విభాగాల గురించి అవగాహన కల్పించారు. మహిళా భద్రత, అత్యవసర వ్యవస్థ, డయల్ 100/112, భద్రతా యాప్‌ల ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు తమ విధుల్లో ఉపయోగించే ఆధునిక ఆయుధాలు, తుపాకులు మరియు పిస్టల్స్ గురించి, కమ్యూనికేషన్ పరికరాలు, సెఫ్టీ గాడ్జెట్‌లు, మిషనరీ సామగ్రి గురించి ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెల్ప్‌లైన్ నంబర్లు, స్వీయరక్షణ పద్ధతులపై మెలుకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు పోలీసుల సేవలపై ప్రశ్నలు అడిగి, తమ సందేహాలకు సమాధానాలు పొందారు. మహిళా పోలీసులు సమాజ రక్షణలో పోషించే కీలక పాత్రపై అవగాహన పెంచడంతో పాటు, యువత కూడా భద్రతను కాపాడేందుకు చైతన్యం కలిగి ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు విద్యార్థినులకు నైతిక విలువలు, ధైర్యసాహసాలు, లైంగిక వేధింపులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు చేశారు. మార్చి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ తరహా కార్యక్రమాలు మహిళలకు శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయరక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి అదనపు ఎస్పి (ఏఆర్) వి.సత్తి రాజు, అదనపు ఎస్పీ (క్రైమ్) లక్ష్మీపతి, నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుభాషిణి, అడ్మిన్ ఆర్ ఐ ఎం.కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**సత్తెనపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** వ్యవసాయ కార్మికుల సమస్యలపై వైదన వెంకట్ గళం సత్తనపల్లి మార్చి 6. గ్రామీణ కార్మికుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటూ" పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ తెలిపారు. సిపిఐ సత్తనపల్లి కార్యాలయంలో విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను సమర్థంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఏ బీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని మరియు



గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలు, కష్టజీవులకు న్యాయం చేయాలని వైదన వెంకట్ డిమాండ్ చేశారు. గ్రామీణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గమనించి తగిన పరిష్కారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ప్రకాశరావు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలు జోరుగా

**-ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని షాపులు**

**-పమాదపుటంచున సామాన్యుల ప్రాణాలు**

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** వేటర్లంపాడు ఘటన పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. పసుమర్రు, బొప్పూడి గ్రామాల సర్వే నెంబర్లలో వెలసిన బాణాసంచా దుకాణాలపై పోలీస్, ఫైర్, రెవెన్యూ విభాగాలతో కూడిన జాయింట్ కమిటీ మెరుపు దాడులు నిర్వహించింది. అయితే, ఈ తనిఖీల్లో వెల్లడైన అంశాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్న ఈ షాపుల్లో కనీస రక్షణ ప్రమాణాలు మృగ్యమయ్యాయి.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అంటే ఏమిటి? ఎందుకు లేదు? నిబంధనల ప్రకారం.. బాణాసంచా విక్రయదారులు వ్యాపారం ప్రారంభించే ముందు రెండు కీలక అనుమతులు పొందాలి

**ప్రొవిజనల్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ : ఇది ప్రాథమిక అనుమతి మాత్రమే.**

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్: షాపులో ఇసుక, అలారం, స్ప్రింక్లర్లు, హైడ్రెంట్ సిస్టమ్ వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశాక, అధికారులు తనిఖీ చేసి ఇచ్చే అంతిమ అనుమతి పత్రం. అయితే, చిలకలూరిపేట మండల పరిధిలోని ఏ ఒక్క పెద్ద షాపుకు కూడా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేదని జిల్లా అధికారి శ్రీధర్ స్పష్టం చేయడం గమనార్హం. కేవలం తాత్కాలిక అనుమతులతోనే ఏళ్ల తరబడి వ్యాపారాలు సాగిస్తుండటం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోంది.తుతూమంత్రంగా భద్రతా ఏర్పాట్లు ప్రమాదం జరిగితే అదుపు చేయడానికి ఉండాల్సిన పరికరాలు ఈ షాపుల్లో నామమాత్రంగా కూడా లేవు..

**నీటి కుంటలే దిక్కు: ప్రొవిజనల్ మాయ:** రెండేళ్ల నుండి వ్యాపారం చేస్తున్న ఒక షాపు యాజమాని, కనీసం ప్రొవిజనల్ సర్టిఫికెట్ కూడా లేకుండా ఇప్పుడు తనిఖీలు వస్తున్నాయని పైపులు అమర్చుతుండటం అధికారులను ఆశ్చర్యపరిచింది. ఫైర్ ఇంజన్లు,




ఎలక్ట్రికల్ పంపులు ఉండాల్సిన చోట.. కేవలం చిన్న పైపులు, అక్కడక్కడా ఉన్న నీటి కుంటలతోనే సరిపెట్టారు. అలారాలు లేవు..

ఇసుక లేదు: అగ్నిప్రమాదం సంభవిస్తే హెచ్చరించే అలారాలు గానీ, మంటలు ఆర్పే ఇసుక బకెట్లు గానీ ఎక్కడా కనిపించలేదు. ప్రాణాలతో చెలగాటం దీపావళి సీజన్ కావడంతో ఈ షాపులకు ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. ఒకవేళ చిన్న నిప్పు రవ్వ పడినా, అక్కడ ఉన్న అట్టపెట్టెల మధ్య ప్రాణనష్టం ఊహించలేనంత భారీగా ఉండే అవకాశం ఉంది. "లైసెన్స్ ఉన్న మాకేం కాదు" అనే ధీమాతో యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి

**అధికారుల స్పందన:** నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఫైర్ అధికారి తెలియజేశారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా వ్యాపారం చేయడం చట్టవిరుద్ధం. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి అధికారులు కూడా తనిఖీలు చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## విజయవాడసాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** విజయవాడలో నిర్వహించిన ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు,మంత్రి నారా లోకేష్ హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు.ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డా చదలవాడ అరవింద బాబు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి సుధ రాజేశ్వరి,తనయుడు డా చదలవాడ ఆదిత్య కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడంతో కార్యక్రమం సాంస్కృతిక వేడుకలా నిర్వహించారు.

## 17న ఉచిత కృత్రిమ పాదాల ఎంపిక శిబిరం

మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్త: ప్రమాదశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ పాదాలు అందించేందుకు ఎంపిక శిబిరాన్ని ఈ నెల 17న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమెరికా ఎన్నారై వారి ఆర్థిక సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఒరుగంటి చెన్నకేశవరావు, పఠాన్ నాగూర్‌వలి శుక్రవారం వెల్లడించారు. పట్టణంలోని కేసీపీ స్టోర్స్ పక్కనగల డా॥ వెలగపూడి లక్ష్మణ్‌దత్ ఆడిటోరియంలో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంభం రోటరీ ట్రస్టు, రోటరీ క్లబ్, వాసవీ క్లబ్, కేసీపీ లిమిటెడ్ మాచర్ల వారి సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుంది. మాచర్లతోపాటు పరిసర గ్రామాల వికలాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పేర్ల నమోదు కోసం ఆధార్ కార్డు జిరాక్సు తీసుకుని రావాలన్నారు. ముందస్తు నమోదు కోసం 9849065882, 9440002432 నంబర్లను సంప్రదించాలన్నారు.

## డాక్టర్ పేర్ని కృష్ణమోహన్‌కు సత్కారం

**చిలకలూరిపేట,మార్చి 6, ప్రభాతవార్త:** జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని ప్రముఖ దంత వైద్యులు,గత 30 సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థల ద్వారా పలు గ్రామాల్లో , స్కూల్స్ మరియు కళాశాలల్లో,ఎన్నో దంత వైద్య పరీక్షలు,అవగాహన శిబిరాలు నిర్వహించిన ,డాక్టర్ పేర్ని కృష్ణ మోహన్ గారిని సత్కరించారు.



## అధిక డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**మాచర్ల, మార్చి 6, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లు నడుపుతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ ఆర్టీసీ డీఎం వీరాస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లకు సంబంధించి పలు సమస్యలను ఆర్టీసీ డీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, మరుగుదొడ్డి వినియోగించుకుంటే అయిదు రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా రూ.20 వసూలు చేస్తున్నారన్నారు. అధికంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు



తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై ఆర్టీసీ డీఎం వీరాస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పొలంబడితో నాణ్యమైన ఉత్పత్తులు



**నిజాంపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమంద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులు సాధ్యమని ఎఓ చుక్కా విజయరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పసుమర్తి పాలెంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంబడి ద్వారా పండించినపంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. సమగ్ర సస్యరక్షణ చర్యల వల్ల తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధిస్తారన్నారు. మిత్రపురుగుల సంరక్షణ వల్ల ఆరోగ్యకరమైన పంటలు పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఎఎ అజయ్‌గోపి, రైతులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భట్టిప్రోలు మండలానికి చెందిన 12 మందికి రూ.4 లక్షల 44 వేల 869 విలువైన సిఎంఆర్ చెక్కులను వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు శుక్రవారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతున్నదన్నారు. అర్హులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

# ఫైళ్ల స్కానింగ్‌లో వేగం పెంచాలి



**బాపట్ల, మార్చి 6. ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లన్నింటినీ యుద్ధప్రతిపాదికన డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్వో జి.గంగాధర్ గౌడ్‌తో కలిసి వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఫైల్స్ అప్‌లోడ్, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, బాపట్ల సేవ సేతు వంటి అంశాలపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి కార్యాలయంలో రోజుకు కనీసం వంద ఫైళ్లను అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే తక్షణమే ఈడీఎంతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. అలాగే బ్యాంక్ లింకేజీకి సంబంధించి 184 యూనిట్లు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని వెంటనే కొలిక్కి తీసుకురావాలన్నారు. పి.యం.ఎఫ్.ఈ, పి.యం.ఈ.జి.పి పథకాల్లో ఎక్కడా పెండింగ్ ఉండకూడదని, నిర్దేశించిన 24 గంటల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రికవరీలపై ప్రత్యేక దృష్టిశ్రీనిధి రికవరీ ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బకాయిలు లేకుండా చూడాలని డిఆర్డీఏ పీడీని ఆదేశిస్తూనే.. క్షేత్రస్థాయి సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా వారి నుండి పని రాబట్టుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 2325 బ్యాంక్ ఖాతాలకు సంబంధించి ఈకేవైసీ పూర్తి చేసి మనుగడలోకి తీసుకురావాలని ఎల్‌డీఎం, ట్రెజరీ డీడీలను ఆదేశించారు. యూనిఫైడ్ సర్వే: జిల్లాలో సర్వే వేగవంతం చేయాలని, రోజుకు వెయ్యి సర్వేలు జరిగేలా ఎంపీడీఓలు పర్యవేక్షించాలన్నారు. ఇంకా 32 కోట్ల రూపాయల పన్ను బకాయిలు ఉన్నాయని, రోజుకు 4 లక్షల చొప్పున వసూళ్లు చేపట్టాలని ఆదేశించారు. బాపట్ల సేవ సేతు ద్వారా వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు దాతల సహకారంతో వస్తువులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంపై మండల స్థాయిలో ప్రజాప్రతినిధులు, మీడియాతో సమావేశాలు నిర్వహించాలని ఎంపీడీఓలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్.ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ పీడీ రాధామాధవి, డిఆర్డీఏ పీడీ సింగయ్య, మెప్మా పీడీ ఆనంద పాల్, డిఎంహెచ్ఓ ఎస్.విజయమ్మ, వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, రవాణా శాఖ అధికారి పరందామ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



చెరుకుపల్లి, మార్చి 6, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కావూరు ,చెరుకుపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లను ఆయన ఆదేశించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థిని ,విద్యార్థుల తీరును పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విధిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు కళాశాలకు 67 మందిని కేటాయించగా 64 మంది విద్యార్థులు హాజరయ్యారని, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మీ తిరుపతమ్మ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ కళాశాలకు 44 మందిని కేటాయించగా అందరూ హాజరయ్యారని కేంద్రం చీఫ్ సూపర్డెంట్ బి భారతి కలెక్టర్ తెలిపారు. ఆయా కేంద్రాల్లో సౌకర్యాలను ఆయన పరిశీలించి పరీక్ష కేంద్రం నిర్వహణ ,పర్యవేక్షణ, పోలీసు బందోబస్తును ఆయన సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఆయా పరీక్ష కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పోలీసు ప్రధాన కార్యాలయంలో ఓపెన్ హౌస్

**బాపట్ల, మార్చి 6. ప్రభాతవార్త:** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా



దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా పోలీస్ అధికారులు, విద్యార్థినులతో కలిసి డీఎస్పీ ఈ ప్రదర్శనను ప్రారంభించారు.

**ఆయుధాలు.. డ్రోన్లు.. డాగ్ స్క్వాడ్!**

పోలీసుల విధి నిర్వహణలో భాగమైన వివిధ రకాల తుపాకులు, బాంబు డిస్పోజల్ పరికరాలు, డ్రోన్లు, అధునాతన కమ్యూనికేషన్ సాధనాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. వీటి పనితీరును పోలీసులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా నేర స్థలాల్లో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించే విధానం, వేలిముద్రల సేకరణ, పోలీస్ డాగ్స్ చేసే సాహసాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 500 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లపై డీఎస్పీ అవగాహన కల్పించారు. 112: అత్యవసర పోలీస్ సహాయం181: మహిళా హెల్ప్‌లైన్ 1098: చైల్డ్ హెల్ప్‌లైన్ 1930: సైబర్ క్రైమ్ ఫిర్యాదులు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి మార్చి 8 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ బి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మోలుద్దీన్, పలు పాఠశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి వైద్య చికిత్స

**రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:** మండలంలోని పోటుమెరక గ్రామంలో శుక్రవారం అన్నా తమ్ముడు మధ్య జరిగిన ఘర్షణలో కారుమూరి ఆలీ బాబు(55) కత్తిపోట్లకు గురికావడంతో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుడు వైద్యశాలకు వచ్చేసరికి ప్రేగులు బయటకి జారి ఉన్నాయి. చాలా రక్తం కోల్పోయాడు. వెంటనే రేపల్లె ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొలసాని పృథ్వీగణేష్ అత్యవసర సర్జరీ చేయాలని చెప్పారు. క్షతగాత్రుడి ప్రేగులకు నాలుగు చోట్ల పోట్లు పడ్డాయి. కుట్లు వేశారు. పూర్తిస్థాయిలో శుభ్రం చేసి రెండు డ్రెయిన్ ట్యూబులు ఏర్పాటు చేశారు. శక్తివంతమైన యాంటీబయోటిక్స్ ఇచ్చారు. క్షతగాత్రుడి ఆరోగ్యం ప్రమాదకరంగానే ఉన్నందున జాగ్రత్తగా గమనిస్తూ వైద్య చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ పృథ్వీగణేష్ వెల్లడించారు. రేపల్లె 30 పడకల వైద్యశాలలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న క్షతగాత్రుడికి ఇలాంటి వైద్యం జరగటం ఇదే మొదటిసారి.

**కేసు నమోదు చేసిన పోలీసులు..**

నగదు వివాదంలో వీరబాబు తన



సోదరుడు ఆలీబాబా పొట్టలో కత్తితో పొడిచి తీవ్రంగా గాయపర్చిన నేరంపై చోడాయ పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. క్షతగాత్రుని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మహిళా శిరోమణి అవార్డుగ్రహీత గౌరీ రామకుమారికి సత్కారం

**రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:** విజయవాడలో డాక్టర్ సివి రామన్ అకాడమీలో వాసవి సేవా మహిళా శిరోమణి అవార్డును అందుకున్న పొన్నూరు గౌరీ రామకుమారిని ఘనంగా సత్కరించారు. శుక్రవారం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పట్టణ వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో



సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సేవారంగంలో రాణిస్తున్న గౌరీ రామకుమారిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాళేపల్లి ఈశ్వరబాబు, గౌరవాధ్యక్షుడు మట్టుపల్లి సుబ్బారావు, ఠైలుపేటలోని రామకృష్ణ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, వాసవీ మహిళా సంఘం అధ్యక్షురాలు కె.సత్యవతి, సభ్యులు ఇందుమతి, కె.మల్లీశ్వరి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**కర్లపాలెం, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన చిన్నపాటి సంభాషణ చిలికి చిలికి గాలివానలా మారి, రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణకు దారితీసే పరిస్థితి నెలకొంది. ఈ ఉదంతంపై సమాచారం అందుకున్న కర్లపాలెం ఎస్సై రవీంద్ర తక్షణమే స్పందించారు. శుక్రవారం పాఠశాలకు చేరుకున్న ఆయన, హెడ్ మాస్టర్‌తో కలిసి విద్యార్థులందరికీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గట్టిగా మందలించారు. భవిష్యత్తును పాడుచేసుకోవద్దు..ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతో కీలకమైనదన్నారు .ఈ సమయంలో కేవలం చదువుపైనే ఏకాగ్రత చూపాలని హితవు పలికారు. చిన్నపాటి గొడవలకు కులం రంగు పులిమి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హెచ్చరించారు. చెడు వ్యసనాలకు, అనవసర గొడవలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ప్రత్యేకంగా సమావేశమై, పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ప్రశంసనీయమైన చొరవ..గొడవను సద్దుమణిగించడమే కాకుండా, పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎస్సై రవీంద్ర స్వయంగా ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. పోలీసుల ఈ చొరవపై గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గొడవలు జరగకుండా ముందస్తుగా కౌన్సిలింగ్ నిర్వహించి వాతావరణాన్ని ప్రశాంతంగా మార్చిన ఎస్సైని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి చిన్నోడు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి : అనగాని శివప్రసాద్

**రేపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం రేపల్లె మండలంలోని పేటేరులో స్వచ్ఛ రథంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్లాస్టిక్, పొడి చెత్తను తగ్గించి గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన వినూత్న కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి మండలానికి, గ్రామానికి వారానికోసారి



స్వచ్ఛరథం వస్తుందన్నారు. ప్రజల నుంచి ప్లాస్టిక్, ఉపయోగపడని వస్తువులను సేకరించి బదులుగా కిరాణా సరుకులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. వేస్ట్ టు వెల్త్ ద్వారా చెత్త నుండి సంపద, పరిశుభ్రమైన పరిసరాలను పొందవచ్చునని ఆయన తెలిపారు. ప్లాస్టిక్, ఇనుము, అట్టపెట్టెలు, పొడి చెత్తను ఇస్తే తూకం ప్రకారం విలువైన కందిపప్పు, ఉల్లిపాయలు, గోధుమ పిండి, సబ్బులు, కొబ్బరి నూనె వంటి నిత్యావసరాలను పొందవచ్చునని శివప్రసాద్ వెల్లడించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత గ్రామాలను లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**నగరం, మార్చి6, ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని రేపల్లె సబ్ డివిజన్ డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నగరం మండల పరిధిలోని జంగాల కాలనీలో కార్డినల్ సెర్చ్ నిర్వహించి, ప్రతి



ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ ,మాదకద్రవ్యాలు అమ్మిన కొనుగోలు చేసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కాల్ చేయాలని తెలియజేశారు. కార్డినల్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 18 టూ వీలర్ వాహనాలను సీజ్ చేయటం జరిగిందని తెలిపారు. అనంతరం ముక్తాభారత్ అభియాన్ లో గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్, నగరం ఎస్సై భార్గవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేగదూడల అందాల పోటీలు అద్భుతం

### -పాల్గొన్న 90 లేగదూడలు -విజేతలకు బహుమతుల ప్రధానం

**బాపట్ల, మార్చి 6: ప్రభాతవార్త:** రైతులు మేలుజాతి పశువులను పెంచుకోవడం ద్వారానే ఆర్థికంగా బలోపేతం అవుతారని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ బి. వేణుగోపాల్ అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం తూర్పు పిన్నిబోయినవారి పాలెంలో నిర్వహించిన ఖిలేగదూడల అందాల పోటీలుఖి ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి



గుంటూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టి.వి. సుధాకర్, బాపట్ల నియోజకవర్గ పశువైద్యశాల అధికారి డాక్టర్ వి. శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు గవిని వెంకటనారాయణ, మద్దిబోయిన రమేష్ బాబులతో కలిసి డాక్టర్ వేణుగోపాల్ ప్రారంభించారు.

## భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 6, ప్రభాతవార్త:** మండలంలోని కోనేటిపురంలో శుక్రవారం అమ్మసేన ఆంధ్రవిభాగం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజా కార్యక్రమం జరిగింది. సరూర్ నగర్ శ్రీ వైష్ణవీ పీఠాధిపతి అమ్మ వైష్ణవి రామకృష్ణ విద్యార్థుల నాలుకపై బీజాక్షరాలు రాసి ఆశీస్సులు అందజేశారు. సంగీత విభావరి కార క్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పరచి సత్య నారాయణ మూర్తి, పి.సుధాకర్, వి.లక్ష్మీనారాయణ, చెరుకుపల్లి అనసూయ, అమ్మసేన తెలంగాణ విభాగం ప్రతినిధులు మాకర్ల కుసుమ, కె.హేమలత, కె.నిర్మల, సీతామహలక్ష్మి, ఎస్.రేవంత్, సోము, దివ్య, నల్లూరి ఆనందబాబు, డి.చెల్లాయమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**నగరం, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలపై రైతుల అవగాహన కలిగి ఉండాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె .సుశీల, డాక్టర్ హైమాజ్యోతి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని బోర మాదిగ పల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ సీడ్స్ పప్పు ధాన్యాలు ఉత్పత్తి తగ్గుతున్నందున



జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా వాటి ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. లీడ్ బ్యాంకు మేనేజర్ కె. శివకృష్ణ మాట్లాడుతూ రైతులకు పంట రుణం 1.6 లక్షల నుండి 2 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయని ఒక సంవత్సర కాలంలో వడ్డీ చెల్లిస్తే సబ్సిడీ కూడా అందిస్తున్నామని వివరించారు. ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ కె .అచ్యుతరాజు మాట్లాడుతూ రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కిసాన్ డ్రోన్ పథకం ద్వారా ప్రతి గ్రామంలో డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ 5 లక్షల రూపాయల రుణాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు, ఐ సి ఏ ఆర్ ఏ సి సబ్ ప్లాన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. అపర్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు, టీడీపీ అధ్యక్షులు పి .వీరయ్య ,బిజెపి పార్టీ అధ్యక్షులు జే. సురేష్ ,బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కిసాన్ మోర్చా, అధ్యక్షులు వై .చింతయ్య ,రైతులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించాలి

**కొల్లిపర, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రజలు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించాలని ఎంపిడివో దానయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తూములూరు, చివలూరు, కొల్లిపర, అత్తోట గ్రామాలలో కొనసాగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే



ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించడమే సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు పొందే అవకాశం ఉంటుందన్నారు. సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఆధార్‌కార్డు, మొబైల్ ఫోన్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ప్రజల నుంచి సేకరించే వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సచివాలయం సిబ్బందిని ఎంపిడివో దానయ్య ఆదేశించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బాపట్ల, మార్చి 6, ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, అధికారులు పిలుపునిచ్చారు. ఐ.సి.ఏ.ఆర్. సబ్ ప్లాన్ సహకారంతో బాపట్ల వ్యవసాయ కళాశాల వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నగరం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్‌లో నువ్వులు, పప్పుధాన్యాల ఉత్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో, రైతులు వీటి సాగుపై ప్రత్యేక దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. వ్యవసాయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని, కౌలు రైతులు సి.సి.ఆర్.సి కార్డులు పొందడం ద్వారా ప్రయోజనం ఉంటుందని తెలిపారు. రైతులు జె.ఎల్.జి సమూహాలుగా ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం నుండి సులభంగా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ కె. శివకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు పంట రుణాల కింద రూ. 5 లక్షల నుండి రూ. 22 లక్షల వరకు రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తీసుకున్న రుణాన్ని ఏడాదిలోపు తిరిగి చెల్లిస్తే వడ్డీ సబ్సిడీ వర్తిస్తుందన్నారు. అలాగే, ప్రతి గ్రామంలో డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహించేందుకు ఖికిసాన్ డ్రోన్ఖి పథకం కింద రూ. 5 లక్షల రుణాన్ని ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. సుశీల మాట్లాడుతూ.. కేవలం సాగుపైనే కాకుండా పశుసంవర్ధక రంగంపైనా రైతులు దృష్టి పెట్టాలని, తద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. మార్కెటింగ్ ఇబ్బందులను అధిగమించడానికి ఎఫ్.పి.ఓ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు డాక్టర్ ఎస్. హైమ జ్యోతి మాట్లాడుతూ.. కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకానికి ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇస్తోందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. పంటల వైవిధ్యం ద్వారానే రైతుల పురోభివృద్ధి సాధ్యమని ఐ.సి.ఏ.ఆర్. కోఆర్డినేటర్ డాక్టర్ బి. అపర్ణ వివరించారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని డాక్టర్ కె. అచ్యుత రాజు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎం.ఎస్సీ విద్యార్థినులు జి. చరిష్మా, ఎం. గాయత్రి, స్థానిక టిడిపి, బిజెపి అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కొల్లిపర, మార్చి 6, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీ జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొల్లిపర ఎస్ఐ ప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెనాలి 2వ అదనపు సివిల్ జడ్జి కోర్టులో మెగా లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. యాక్సిడెంట్, దాడిచేసుకున్న ,చీటింగ్, చిట్‌ఫండ్, భూ తగాదాలు, రాజీపడతగిన కేసులకు పరిష్కార మార్గం లభిస్తుందన్నారు. రాజీ ద్వారా కేసులను ముగించుకోవచ్చని ఆయన చెప్పారు. వివాదాలు కావాలా రాజీలు కావాలా ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. శాంతియుత వాతావరణంతోనే ప్రయోజనం ఉంటుందని ఎస్ఐ ప్రసాద్ వెల్లడించారు. రాజీ చేసుకునే ఫిర్యాదుదారుడు, ముద్దాయి స్వయంగా లేదా 9440900863 ఫోన్ నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.



## వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్‌లు రెన్యువల్ చేయించుకోండి

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి6, (ప్రభాతవార్త):** పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ కలిగివున్న వ్యాపారస్తులు తమ లైసెన్స్‌లను రెన్యువల్ చేయించుకోవాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎం. ఏసుబాబు తెలిపారు. లేనిచో జరిమానా విధించబడుతుందని తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రతి దుకాణం వద్దకు వెళ్లి సమాచారం ఇస్తున్నట్లు అలాగే పట్టణంలో మైకు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ ద్వారా ఆదాయం రు.75 లక్షలు రావాల్సి ఉంటే, రు.55 లక్షలు మాత్రమే వసూలు అయిందని ఎంహెచ్ఓ తెలిపారు. సకాలంలో లైసెన్సులు రెన్యువల్ చేసుకుని పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ఆయన సూచించారు.



# విజయవాడ వేదిక పై రాయల రాజసం ప్రదర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, మార్చి 6, ప్రభాతవార్త :** రాజకీయ రణరంగంలో నిరంతరం ప్రజల కోసం శ్రమించే నాయకులు, కళా క్షేత్రంలోనూ తామేమీ తక్కువ కాదని నిరూపించారు. విజయవాడలో అత్యంత వైభవంగా జరిగిన ఎమ్మెల్యేల సాంస్కృతిక వేడుకల్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు తన అసాధారణ నటనతో సభను మంత్రముగ్ధులను చేశారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌమ శ్రీకృష్ణదేవరాయల పాత్రలో డాక్టర్ చదలవాడ గారు ఒదిగిపోయిన తీరు అద్భుతం. ఆ గంభీరమైన వాచకం, రాజసం ఉట్టిపడే ఆహార్యం చూస్తుంటే సాక్షాత్తు ఆ రాయలవారే భువికి దిగివచ్చారా అన్నట్లుగా సాగింది ఆయన ప్రదర్శన. ఒక వైద్యుడిగా, రాజకీయ నాయకుడిగా సుపరిచితులైన ఆయనలో ఇంతటి గొప్ప కళాకారుడు ఉన్నారా అని వీక్షకులు ఆశ్చర్యపోయారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు ఈ వేడుకకు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. అరవింద బాబు గారి ప్రదర్శనను చూసి వారు ప్రత్యేకంగా అభినందించడం విశేషం. ఈ మధుర క్షణాలను చేస్తూ ఎమ్మెల్యే గారి సతీమణి శ్రీమతి సుధ రాజేశ్వరి గారు, తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య గారు పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు గౌరవ శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఫోటోలు దిగారు. రాజకీయ ఒత్తిడిల నడుమ తెలుగు సంస్కృతిని కాపాడుతూ, కళలకు పట్టం కడుతూ డాక్టర్ చదలవాడ గారు చేసిన ఈ ప్రయత్నం పల్నాడు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ప్రజాప్రతినిధులంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఈ వేడుక ఒక చిరస్మరణీయ ఘట్టంగా మిగిలిపోయింది..

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అనేక అభివృద్ధి పనులు ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చేందుకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలు, తదితర అంశాలపై ఇరువురు కొద్ది సేపు చర్చించారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ విజ్ఞప్తికి సీఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు. నిధులు మంజూరుకు అధికారులను ఆదేశిస్తానని చెప్పారు.

# అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన ఏఎన్‌యు విద్యార్థులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి6, ప్రభాతవార్త: ఏఎన్‌యు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు శుక్రవారం అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరై బడ్జెట్ చర్చల విధానాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ పాత్ర, సభా కార్యకలాపాల నిర్వహణపై ప్రత్యక్ష అవగాహన పొందారు. సమావేశాలను ఆసక్తిగా వీక్షించిన విద్యార్థులు సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ



కృష్ణంరాజులతో పాటు హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖామంత్రి ఎస్.సవిత, బీజెపి ఎంఎల్‌సి పివిఎన్. మాధవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు సభలో పాటించాల్సిన సభా నియమాలు, విధానాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ యొక్క ప్రాధాన్యతలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాలపై ప్రయోగాత్మక అవగాహన పెరిగి, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పొందారు. ఈ సందర్శనలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి అంజిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ కెవిఆర్.శ్రీనివాస్, డాక్టర్ బిళ్ళా ఆశీరత్నంలు విద్యార్థులకు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష వీక్షణానికి అవకాశం కల్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులకు ధన్యవాదాలు తెలిపారు.

# కెఎల్‌యులోప్రారంభమైన సురభి 2026 యువజన సాంస్కృతికోత్సవ వేడుకలు





తాడేపల్లి,మార్చి 6,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ప్రతీఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సురభి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎల్ వర్సిటీలో జరుగుతున్న విద్యార్థుల సంబరాలు అంబరాన్నంటుతున్నాయన్నారు.వర్సిటీ ప్రధాన కార్యదర్శి కోనేరు శివకాంచనలత మాట్లాడుతూ తమ వర్సిటీలో ప్రతీ ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా శుక్ర,శనివారాలు జరుగుతున్న జాతీయస్థాయి సురభి వేడుకలకు దేశవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీలు,కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొన సుమారు 15వేల మంది విద్యార్థులు ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు తెలిపారు. తొలిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారన్నారు. రెండోరోజు కొత్త సినిమా పాటల ఆవిష్కరణ కూడా జరగనుందని తెలిపారు.స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో సుమారు 30క్లబ్‌లు ఉన్నాయన్నారు.వాటి ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు విద్యార్థులతో వినూత్న ప్రయోగాలు చేయిస్తున్నామన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో చదువులో,క్రీడల్లో, ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు,ఉత్తమ అధ్యాపకులకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కెఎల్ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి కోనేరు శివకాంచనలత,కోనేరు నిఖిల,విసి డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రొ డాక్టర్ కెఎస్ జగన్నాధరావు,డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సురభి-2026చైర్‌పర్సన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,కన్వీనర్ సాయి విజయ్,అన్ని విభాగాల డీన్లు,డైరెక్టర్లు, విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కలను సహకారం చేద్దాం

**వేమూరు మార్చి 6, (ప్రభాతవార్త) :** గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రకలను సాకారం చేసేందుకు ప్రజలు సహకరించాల్సిన అవసరం



ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుచ్చెళ్ళపాడు గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధి గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన స్వచ్ఛ రధాన్ని శుక్రవారం వెంకటసుబ్బయ్య కుచ్చెళ్ళపాడులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ఇంటిని పరిశుభ్ర వాతావరణంలో ఉంచిన నాడు గ్రామాలు కూడా ఆరోగ్య వంతంగా ఉంటాయని న్నారు. పనికిరాని వస్తువులను ఎక్కడిపడితే అక్కడ పడ వేయకుండా వాటిని స్వచ్ఛ రధానికి అప్పగిస్తే ఆ వస్తువులను సంబంధించి విలువను బట్టి నిత్యావసర వస్తువులను సమకూర్చుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి స్వచ్ఛ రథం వచ్చిన వెంటనే 9రకాల పనికి రాని వస్తువులను అందజేసి డిస్ప్లేలో చూపిన బరువును బట్టి వాటికి సంబంధించిన ధరను నిర్ణయించిన తరువాత ఆ ధరకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి దీపాల సుజాత, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల ఆదినారాయణ చంద్ర ధనుంజయరావు, పోలు ప్రసాదు, బొల్లిముంత నాగరాజు, విష్ణుమొలకల ఆంజనేయులు, పిల్లి రాజారావు, శ్రీరామమూర్తి, పోతురాజు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో శనగ రైతుకు న్యాయం

వట్టిచెరుకూరు, మార్చి 6, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగ రైతుకు న్యాయం జరుగుతుందని ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిడిసిఎంఎస్ కేంద్రం నందు వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండలాలలోని గ్రామాలలో శనగ పండించిన రైతుల కోసం శనగల కొనుగోలు కేంద్రాన్ని నాఫెడ్ మరియు మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రతిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ..రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రైతుల నుండి శనగలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఇప్పటికే సంవత్సరానికి రూ. 20వేలు, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరైతు శనగలను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శనగ పండించిన రైతు ప్రభుత్వం ప్రకటించిన క్వింటా రూ.5875ల మద్దతు ధరకు కేంద్రలలో విక్రయించుకోవచ్చన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో శనగలు విక్రయించుకోవాలని తెలిపారు. రైతులందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యన్.మోహనరావు మాట్లాడుతూ రైతులందరూ శనగలను నాణ్యత ప్రమాణాల కనుగుణంగా 14శాతం తేమ ఉండేటట్లు చూసుకొని, డి స్టోన్ చేయుంచుకుని, కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. ఈక్రాప్



చేయుంచుకొని రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకుని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ఒక ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున రైతువద్ద రోజుకు 40 క్వింటాళ్ళ చొప్పున కొనుగోలు చేస్తారని వివరించారు. శనగలు విక్రయించిన 10 నుండి 15 రోజుల వ్యవధిలో రైతు బ్యాంకు అకౌంట్లలో పైకాన్ని నాఫెడ్ మరియు మార్కుఫెడ్ అధికారులు జమచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు భీమినేని కోటేశ్వరరావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏదుబాటి శివయ్య, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ తిరుపతిరావు, కారంపూడిపాడు సొసైటీ అధ్యక్షులు తోట అప్పయ్య, నియోజకవర్గం తెలుగు యువనేత నాగిశెట్టి నాగరాజు, చమళ్ళమూడి చెరువు అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరికపూడి మురళి, ఎస్.కె జానీ, కొర్రపాటి శంకర్, ఎంఏఓ సునీత, జీడీసీయంఎస్ అధికారులు, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# 8న ఎస్ హెచ్ఓలో ఉచిత వైద్య శిబిరం



**గుంటూరు, మార్చి 6,ప్రభాతవార్త :** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థసంయుక్తంగా ప్రతినెల రెండో ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 8వ తేదీ ఆదివారం "మహిళల ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో మహిళల వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ డి. పద్మజ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు మహిళల ఆరోగ్య సంబంధ వ్యాధులు , చికిత్స విధానాలు,జీవన సరళిలో మార్పులు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. మార్చి 31 వరకు మహిళల సంబంధ వ్యాధుల అన్ని రకాల పరీక్షలను అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ టి.సేవ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

# వివిఐటియూలో "నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్"

**గుంటూరు విద్య మార్చి 6 ప్రభాతవార్త :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ నందు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్.టి.పి.సి. చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.వి. రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార ప్రతులను వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ,



వివిఐటి ప్రోఛాన్సలర్ వాసిరెడ్డి మహాదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. పదకొండు రోజుల పాటు జరగనున్న ఈ ఛాంపియన్ షిప్ అండర్15, అండర్13 (ఓపెన్) విభాగాలలో ఇండియన్ రౌండ్, కాంపౌండ్, రికర్వ్ విభాగాలలో బాలురు, బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 3 వేల మంది బాలురు, బాలికలు, 300 మంది కోచ్‌లు, మేనేజర్లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రోఛాన్సలర్ మాట్లాడుతూ.. నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌కు వివిఐటి యూనివర్సిటీ వేదిక కావడం సంతోషంగా ఉందనీ, ఆర్చరీ వంటి క్రీడల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ ప్రిన్సిపల్ డా॥ వై. మల్లికార్జున రెడ్డి, వివిఐటియూ ఫిజికల్ డైరెక్టర్ డా॥ ఎన్. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెదనందిపాడు మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెదనందిపాడు మార్చి6, (ప్రభాతవార్త)** పెదనందిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో శనగ (బెంగాల్ గ్రాము) పంట పండించిన రైతులకు మద్దతు ధర అందేలా నాఫెడ్, మార్క్‌ఫెడ్ మరియు జీడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని గుంటూరు జిల్లా



డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రైతులు పండించిన శనగలను ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) క్వింటాల్‌కు ..5,875/ కు ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని తెలిపారు. రైతులు తమ శనగలను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం 14 లోపుగా ఉండేలా చూసుకుని, డీ స్టోన్ చేయించుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకుని, రైతు సేవా కేంద్రాల్లో కేవైసీ పూర్తి చేసి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఒక ఎకరానికి గరిష్టంగా 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయబడుతుందని, రైతు వద్ద ఉన్న ఎకరాల ఆధారంగా ఈ క్రాప్ బుకింగ్ ప్రకారం శనగలను కొనుగోలు చేస్తామని చెప్పారు. రోజుకు ఒక రైతు వద్ద నుంచి గరిష్టంగా 40 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు. రైతులు విక్రయించిన శనగలకు సంబంధించిన చెల్లింపులను 10 నుండి 15 రోజులలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నాఫెడ్ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా జమ చేయబడతాయని. దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని తమ పంటకు సరైన ధర పొందాలని హరిబాబు రైతులను కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి డాక్టర్. పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, రైతులకు మద్దతు ధర మరియు పారదర్శక కొనుగోలు వ్యవస్థను అమలు చేస్తోందని హరిబాబుతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అమరేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం. పద్మావతి , గుంటూరు జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి , జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం , పాటిబండ్ల నాగేశ్వరరావు , ఏడీఏ మోహనరావు , మండల వ్యవసాయాధికారి సుబ్రమణ్యం, పెదనందిపాడు సొసైటీ చైర్మన్ బత్తిన వేణుగోపాలకృష్ణ , పెదనందిపాడు మండల అధ్యక్షులు రావి శివరామకృష్ణయ్య, సంగం డైరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు. నాగులపాడు సర్పంచ్ పాలపర్తి శ్రీలక్ష్మి.పలు గ్రామాలకు చెందిన రైతు సోదరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల 41 వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య మార్చి 6 ప్రభాతవార్త :** ఈ నెల 7 వ తేదీన తమ కళాశాల 41 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు వారు మాట్లాడుతూ 1985లో స్థాపించబడిన ఈ కళాశాల నాలుగు దశాబ్దాలకు పైగా ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతూ అత్యుత్తమ అకాడెమిక్ ఫలితాలు, నాణ్యమైన బోధన, ఆధునిక ప్రయోగశాలలు, పరిశోధన కార్యకలాపాల ద్వారా విద్యార్థులకు సమగ్ర విద్యను అందిస్తోందన్నారు. జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానంలో గుర్తింపు పొందుతూ, ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ కళాశాల ముందంజలో నిలుస్తోందని తెలిపారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత హోదాల్లో సేవలందిస్తూ కళాశాలకు గౌరవాన్ని తెస్తున్నారని పేర్కొన్నారుఈ ప్రతిష్టాత్మక వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రశాంత్ పార్వం ముఖ్య అతిథిగా, అలాగే ప్రముఖ తెలుగు సినీ గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు రఘు కుంచె ప్రత్యేక అతిథిగా పాల్గొనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరిచిన అర్హులైన 449 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున మొత్తం రూ. 89,80,000 విలువైన "పూర్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లు" అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు జానపద, సాంస్కృతిక, నృత్యనాట్య ప్రదర్శనలు, వెస్ట్రన్ డాన్స్, మిమిక్రీ మరియు వివిధ సందేశాత్మక నాటకాలతో అలరించనున్నారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమాల్లో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ గార్లతో పాటుగా కళాశాల పాలకమండలి సభ్యులు, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ మరియు అనుబంధ కళాశాలల పాలకవర్గ సభ్యులు పాల్గొనున్నారని వారు పేర్కొన్నారు.

# జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీలక సభ్యత

**నరసరావుపేట టౌన్,మార్చి 6, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు . రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఫిబ్రవరి 26 నుండి పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నియోజకవర్గంలో " ఉద్యమి " గా చేపట్టటం జరిగింది . అందులో భాగంగా శుక్రవారం నరసరావుపేట లోని 24 వ వార్డు లో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసేన పార్టీ వీర మహిళ మిరియాల వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు అద్దేపల్లి ఆనంద్,గుప్తా శ్రీకాంత్ మాట్లాడుతూ కార్యక్రమానికి సామాన్య ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఆటో సోదరులు ముఖ్యం గా సభ్యత్వం నమోదు చేయించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం లో అద్దేపల్లి ఆనంద్. గుప్తా శ్రీకాంత్. ఉల్లి చంటి.నాగరాజు . జక్కం నిర్మల. దండూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



# ది1 ఇండియా సహకారంతో జగతి ఫౌండేషన్ భాగస్వామ్యం లో విధ్యార్థులకు డిజిటల్ విద్య

**పెదనందిపాడు మార్చి 6 (ప్రభాతవార్త):** పాలపర్రు శ్రీ నరసింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో హోలిస్టిక్ స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ 3డ్డిను సంస్థ హెడ్ చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. కంప్యూటర్ ల్యాబ్ నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులకు డిజిటల్ విద్య ఎంతో అవసరం అని ది1 ఇండియా సహకారంతో జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించినట్టు ఆ సంస్థ అధికారులు వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రూపొందించిన 3డి - కేర్ , కన్జర్వ్ , కంప్యూట్, హోలిస్టిక్ స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చంద్రశేఖర్ తెలిపారు. సంస్థ ప్రతి నిదులు మాట్లాడుతూ డిజిటల్ విద్యతో పాటు వాతావరణ అవగాహన, ఆరోగ్యం మరియు పోషకాహారంపై విద్యార్థులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, జగతి ఫౌండేషన్ కి తొలి కార్పొరేట్ భాగస్వామి అయిన ది1 సహకారంతో ఈ ప్రోగ్రాం కొనసాగిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో నాలుగు ప్రభుత్వ పాఠశాలలను మూడేళ్ల పాటు దత్తత తీసుకుని 600 మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామన్నారు. ది1 ఇండియా ఎండి కంట్రీ హెడ్ చంద్ర శేఖర్ బొడ్డోజు నాయకత్వంలో, సి1 లీడర్షిప్ టీమ్ సభ్యులైన రాజేష్ తాతినేని (హెచ్ఆర్ హెడ్), అర్పితా మెహతా (ప్రోగ్రామ్ మేనేజర్), సురేష్ రమేష్ (కాంపిటెన్సీ హెడ్), సుధ వేదురపర్తి (రిక్రూట్‌మెంట్ హెడ్), సామ్యూల్ జాన్ (పిఎంఓ) భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాఠశాల పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం ప్రశంసనియమని. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి సభ్యులు కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ కమిటీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముద్ర శ్రీనివాసరావు. డాక్టర్ ముద్దన రమేష్ బాబు, జంపని రామారావు, దొప్పలపూడి రమేష్ బాబు, పిన్నింటి సాంబశివరావు , చిమ్మినేని నరేష్ బాబు , ఈదర బ్రహ్మానందం. రామినేని జయశ్రీ తదితరులు నిరంతర సహకారం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు పాఠశాల సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జగతి ఫౌండేషన్ బోర్డు సభ్యులు అబూ బేకర్, రామ చంద్ర , కిరణ్ కుమార్ మరియు తిరుపతి రెడ్డి లు హాజరై తమ ప్రోత్సాహం ఈ పాఠశాల ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.

# రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న బలసాని కిరణ్

**పెదనందిపాడు మార్చి 6, (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండల కేంద్రంలో జుమ్మ మసీద్ లో శుక్రవారం రాత్రి వైస్సార్సీపీ మండల అధ్యక్షులు షేక్ ఖాసింపీరా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు లో ముఖ్యఅతిధి గా వైస్సార్సీపీ నియోజకవర్గ ఇచ్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ముస్లిమ్ మత పెద్దలతో కలసి ప్రత్యేక పార్ధన లు



నిర్వహించారు .అనంతరం ముస్లిమ్ సోదరులకు అల్పాహారం ,భోజనం స్వయంగా వడ్డించారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైసిపి జిల్లా నాయకులు చెరుకూరి సాంబశివరావు. మండలం నాయకులు, కార్యకర్తలు,ముస్లిమ్ మత పెద్దలు, ముస్లిమ్ సోదరులు పాల్గొన్నారు.

# "వెనిజులా" లాగా 'ఇరాన్'ని నియంత్రించడం సాధ్యం కాదు

**గుంటూరు కల్చరల్,మార్చి 6,ప్రభాతవార్త :** ఇతర దేశాల్లోమాదిరి,వెనిజులా లా చాలా తేలిగ్గా ఇరాన్‌ను నియంత్రించ వచ్చని అమెరికా పెట్టుకున్న ఆశలు అడియాసలు అవుతాయని యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే అవకాశలు ఉన్నాయని అవగాహన సంస్థ సభ్యుల చర్చాకార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. స్థానిక అరుండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో "అమెరికాను ధీటుగా ఎదుర్కొంటున్న ఇరాన్" అన్న అంశంపై చర్చ జరిగింది. చర్చలో విద్యావేత్త, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ ఇరాన్‌లో మతపాలనా వ్యవస్థ ఒక్కసారిగా కుప్పకూలిపోతుందని అమెరికా పెట్టుకున్న అంచనాలు బాంబులు,క్షిపణులు సృష్టిస్తున్న ఉష్ణోగ్రతలకు ఈ పాటికే ఆవిరైపోయాయన్నారు. అమెరికా-ఇజ్రాయేల్ చేపట్టిన ఆపరేషన్ "ఎపిక్ ఫ్యూరీ"కి ప్రతిస్పందనగా ఇరానియన్ల "ఆపరేషన్ ట్రూప్రామిస్-4" మొదలైందన్నారు. సీనియర్ అధ్యాపకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని మృతికి దారితీసే విదంగా అమెరికా-ఇజ్రాయేల్‌లు విమానదాడికి దిగకుండా ఉంటే పరిస్థితులు ఇంత వేగంగా క్షీణించి ఉండేవి కావన్నారు.

# గుడారాల పండుగ అంటేనే దేవుని వాక్య సందేశాలు



**గుంటూరు విద్య మార్చి 6 ప్రభాతవార్త :** గుడారాల పండుగ అంటేనే దేవుని వర్తమానాలు, వాక్య సందేశాలు, దేవుని ఆరాధన క్రమం అని పాస్టర్ అబ్రహం పేర్కొన్నారు. వచ్చే ఏడాది 50వ గుడారాల పండుగలను అత్యద్భుతంగా జరుపుకోవాలని ఇప్పటినుంచే విశ్వాసులు ప్రార్ధనలతో బలపరచాలని పాస్టర్ అబ్రహం కోరారు. ఈ సందర్భంగా 1 సామ్యూల్ 2 అధ్యాయము 2 వచనము పటిస్తూ వాక్య పరిచర్య చేశారు. 49వ గుడారాల పండుగ సందర్భంగా వాక్యం అందిస్తూ ఆయన మాట్లాడారు. యేసయ్యను ప్రార్థించిన వారికి మేలు కలుగుతుందని జీవితంలో సమస్యలు తొలగిపోవాలంటే విశ్వాసముంచాలని క్రైస్తవ భక్తులకు, విశ్వాసులకు తెలియజేశారు. అనంతరం పాస్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజలు దేవుని యందు భయభక్తులతో ఉండాలని వాక్యోపదేశం అందించారు. పాస్టర్ రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు. జాన్ ఫెడ్డీ ఫాల్ మాట్లాడుతూ విశ్వాసాన్ని మించిన శక్తి మరొకటి లేదన్నారు. ఏసుక్రీస్తును నమ్మిన ప్రతి ఒక్క విశ్వాసి తప్పనిసరిగా ఆయన యొక్క వాక్యాన్ని ఏసుక్రీస్తు బోధనను విశ్వసించి, అనుసరించి నడుచుకోవాలని తెలిపారు. క్రైస్తవ భక్తులు, విశ్వాసులు వారి సమస్యల పట్ల ఏసుక్రీస్తుకు ప్రార్ధన పూర్వకంగా విన్నవించుకుంటే ఆయన యొక్క దీవెన వారి మీద ఉంటుందన్నారు. ప్రతి సమస్యల నుండి వారిని విడిపిస్తారని ఆయురారోగ్యాలు, సంతోష సమాధానాలు కలుగజేస్తారని అన్నారు. అనంతరం శారదా కాలనీ సండే స్కూల్ పిల్లలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# మహిళల సాధికారత సమాజాన్ని బలపరుస్తుంది

## -ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**చేబ్రోలు(పొన్నూరు), మార్చి 6,ప్రభాతవార్త:** మహిళల సాధికారత సమాజాన్ని బలహీనపరచదు, అది సమాజాన్ని మరింత బలపరుస్తుందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం



చేశారు. మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించినప్పుడు సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా పర్యవేక్షణలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేని పురస్కరించుకొని రైట్స్ జస్టిస్ అండ్ యాక్షన్ ఫర్ ఆల్ ఉమెన్ అండ్ గర్ల్స్ అనే అంశంపై శుక్రవారం ఘనంగా సింపోజియంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మహిళా సాధికారత కోసం ఒకే సంవత్సరంలో ఒక లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టారని, ఆ లక్ష్యాన్ని విజయవంతంగా సాధించినట్లు తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం పలు ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులను తెలుసుకున్నప్పుడే న్యాయం పొందగలరని ఆమె స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థ బాధ్యాతాయుతంగా, పారదర్శకంగా పనిచేసినప్పుడే సమాజంలో నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యా సంస్థలు, న్యాయ విద్యార్థులు సమాజంలో కల్పించే వంతెనలా పనిచేయాలని సూచించారు. అవసరంలో ఉన్న ప్రజలకు సహాయం చేయడం ద్వారా న్యాయపరమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో డిజిటల్ వేదికల్లో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ళలో ఈ సమస్యలు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు మహిళా కమిషన్ ఆధ్వర్యంలో డిజిటల్ ఫిర్యాదు వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని, వాటిని తొలగించేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సింపోజియంలో మహిళల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సామాజిక బాధ్యత, మహిళా సాధికారత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, న్యాయ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు, పలు రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకు సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజల సహకారంతో దోమల నివారణకు చర్యలు : జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ

**కొల్లిపర, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రజల సహకారంతో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా విభాగం అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బారాయణం అన్నారు. శుక్రవారం కొల్లిపరలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఘంట నేహారెడ్డి, సిబ్బందితో కలిసి కొల్లిపరలోని మాయాబజార్, హోలీ క్రాస్ హైస్కూల్ ప్రాంతంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించారు. జాగ్రత్తలకు సంబంధించిన నినాదాలు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి దోమల గుడ్లు పెట్టుటకు అవకాశం ఉన్న మూలాలను గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకున్నారు. జీవించి ఉన్న లార్వాలను చూపించి విశదీకరించి వాటిపై ప్రజలలో అవగాహన కల్పించారు. స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి కాల్వలలో లార్వాలను నిర్వీర్యం చేసే మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బారాయణం మాట్లాడుతూ దోమల గుడ్లు పెట్టే ప్రదేశాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, బోదకాలు, మలేరియా, మెదడువాపు వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు దోమల నివారణతో సాధ్యపడుతుందన్నారు. ఇంటి బయట నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో, ఇంటి లోపల ఫ్రిజ్ వెనుక భాగంలోను, కూలర్లలో. ఇంటి బయట రుబ్బు రోలు, పూల కుండీలు, డ్రమ్ములు, గాబులు, కొబ్బరి బోండాలు, మూతలు లేని ఓవర్ హెడ్ ట్యాంకులు, టైర్లు నిల్వ ఉన్న పల్లపు ప్రాంతాలలో దోమలు గుడ్డు పెడుతుంటాయని ఆయన వివరించారు. ఇంటి బయట లోపల వారానికోసారి



నీటి నిల్వలను మార్చుకోవాలని ఆయన చెప్పారు. డాక్టర్ నేహారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడేవారు ముందుగా కొల్లిపర ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా మందులను అందజేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, ఇన్‌ఛార్జి సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి ఎస్. ఉమాకాంత్, గుంటూరు సబ్ యూనిట్ అధికారి ఎస్. శివగణేష్, మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి తుమ్మా నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎం వేము లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ గంగవరపు శ్రీనివాసరావు, కిరణ్‌మోడీ, ఆశా కార్యకర్తలు జయప్రద, భవాని, మల్లేశ్వరి, సుబ్బులు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

## -జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

**పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త:** రైతులు తాము పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు కోరారు. పెదనందిపాడు వ్యవసాయ మార్కెట్‌యార్డు పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటా శనగలు రూ.5,875కు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారుల చేతిలో మోస పోవద్దని చెప్పారు. రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకొని ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఒక ఎకరానికి గరిష్ఠంగా 12క్వింటాళ్ళ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఒక రైతు వద్ద నుంచి 40క్వింటాళ్ళ వరకు గరిష్ఠంగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. శనగలు విక్రయించిన 10నుంచి 15రోజుల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ అమరేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల ప్రయోజనం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి



ప్రభుత్వమన్నారు. రైతులు కూడా తమ ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు విక్రయించుకొని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం. పద్మావతి, జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, జీడీసీఎమ్మెస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం, పాటిబండ్ల నాగేశ్వరరావు, ఏడిఏ మోహనరావు, ఎఓ సుబ్రహ్మణ్యం, పిఏసిఎస్ ఛైర్మన్ బత్తిన వేణుగోపాలకృష్ణ, పెదనందిపాడు మండల అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో"జనఔషధి దివస్"పాదయాత్ర:

**తెనాలి టౌన్, మార్చి6,(ప్రభాతవార్త):** "ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ"జనరిక్ మందుల దుకాణదారులు పట్టణంలో శుక్రవారం "జన ఔషధీ దివస్" సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు. ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ దివ్వెల మధుబాబు ఈ పాదయాత్రను ప్రారంభించారు.



గంగానమ్మపేటలోని ప్రకాశం రోడ్డు నుండి రజకచెరువు సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ పాదయాత్రలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ జనరిక్ మందుల షాపుల దుకాణదారులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మందులు ప్రజలకు అందించాలని సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జన ఔషధీ జనరిక్ మందుల దుకాణాలను ప్రజలు ప్రోత్సహించాలని వేలకు వేలు పెట్టి మందులు కొనలేని పేద మధ్యతరగతి వర్గాల వారికి ఈ జన ఔషధ దుకాణాలు వారికి ఎంతగానో ఆర్థికంగా తోడ్పాటునందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ జన ఔషధీ దుకాణాలను ఏర్పాటు చేసిందని నాణ్యమైన సమర్థవంతమైన మందులను తక్కువ ధరకు అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న జన ఔషధ జనరిక్ మందుల దుకాణాలను ప్రోత్సహించాలన్నారు.

# గుడారాలపండుగకు తెనాలి నుండి ప్రత్యేక బస్సులు : ఆర్ఎం రాజశేఖర్

**తెనాలి టౌన్, మార్చి6,(ప్రభాతవార్త):** గుంటూరు సిటీ అమరావతి రోడ్డులో జరుగనున్న గుడారాల పండుగకు తెనాలి నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ఉదయం5.30గం నుండి ప్రతి అరగంటకు ఒక సర్వీస్ చొప్పున రాత్రి 7.30గం వరకు ఐదు సర్వీసులు నడవనున్నట్లు తెలిపారు. వీటికి సాధారణ చార్జీలే వసూలు చేస్తామని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా మార్చి 15వ



తేదీనుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమౌతున్న దృష్ట్యా, విద్యార్థులకు ఆర్టిసి బస్సులలో ఉచితప్రయాణం కల్పిస్తున్నట్టు డిఎం రాజశేఖర్ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, కండక్టర్ కి హాల్ టికెట్ చూపించి ఆర్టిసి బస్సులో పరీక్షాకేంద్రం వరకు ఉచితంగా ప్రయానించవచ్చున్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చున్నారు.

# అమెరికా అప్రజాస్వామిక పోకడలు తిప్పికొట్టాలి

## -బార్ అసోసియేషన్ నాయకులు షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త:** అగ్రరాజ్య అమెరికా అప్రజాస్వామి పోకడలు, ఉగ్రవాద తరహా చర్యలను ప్రపంచం అంతా ఏకోన్ముఖంగా తిప్పికొట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు.




శుక్రవారం పట్టణంలో శాంతి సంఘీభావ కమిటి, వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిసాహెబ్ మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు దిగడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా అగ్ర రాజ్యమైన అమెరికా ఆలోచించాలని, ప్రజాస్వామిక చర్యలకు తిలోదకాలు ఇవ్వాలని కోరారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ ఇప్పుడు ఇరాన్‌పై దాడి కాదు గతంలో ఇరాక్ లిబియా వెనిజులా తదితర దేశాలపై దాడులు జరిపి ఆ దేశ అధ్యక్షులను మట్టుపెట్టిన సంగతి ప్రపంచ దేశాలకు తెలుసని అన్నారు. ఫైజుల్లాఖాన్ మాట్లాడుతూ అన్వాయుధాలు తయారీ ఇరాన్లో లేదని ప్రపంచ యుద్ధ నిపుణులు సంస్థ అమెరికన్ పెంటగాన్ సంస్థ తెలిపినప్పటికీ అమెరికన్ ప్రెసిడెంట్ ట్రంప్ ఇజ్రాయిల్ చేత బాంబు దాడులు చేయటం అమానుషమని అన్నారు. అంజుమన్ కమిటి అధ్యక్షుడు, న్యాయవాది మగ్బుల్‌బేగ్ మాట్లాడుతూ 165మంది విద్యార్థినులు పాఠశాలకు వెళ్ళి తిరిగి రాలేదని, అక్కడి బాంబుల వర్షం వల్ల చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం యునైటెడ్ ఫ్రంట్‌నాయకులు బాషా, రహీం, అమానుల్లా, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి శివరామకృష్ణ

**పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పునిచ్చిందన్నారు. ఈ తీర్పు రావడానికి మూలమైన విద్యా హక్కు చట్టాన్ని సవరించాలని, టెట్ నోటిఫికేషన్ రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. సీపిఎస్‌రద్దు చేసి



జి. శివరామకృష్ణ పిలుపునిచ్చారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ నిబంధన విధించడం అశాస్త్రీయమన్నారు. 25,నుంచి 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తున్న వారికి టెట్(టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్) తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం అనైతిక చర్య అన్నారు. రానున్న రెండు ఏళ్ళలో ఉత్తీర్ణత సాధించలేకపోతే ప్రమోషన్ ఉండదని, సర్వీస్ నుంచి కూడా తొలగించాలంని సుప్రీంకోర్టు పాత పెన్షన్ విధానాన్ని అమలు చయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంఎం ఖుద్దూస్ మాట్లాడుతూ 12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. అనంతరం జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బదిరుద్దీన్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, తమీజ్, కె. ఆదినారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి6, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం పార్టీ కార్యాలయంలో



నిర్వహించే ప్రజాదర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని, శాసనమండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ (గ్రీవెన్స్)లో, పట్టణ తెదేపా అధ్యక్షులు ఎండి. ఖుద్దూస్, పలువురు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సూచనలతో సంబంధిత శాఖలకు పంపి సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామని, నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నాదుల మహేష్, వసంతం అశోక వర్ధన్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, డా. వేమూరి శేషగిరిరావు, మల్లవరపు విజయ్, అన్నం పిన్నారావు, బి.వి. చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్ళ సందర్భంగా ట్రాఫిక్ మళ్ళించిన కొల్లూరు పోలీసులు

**కొల్లూరు, మార్చి 6 (ప్రభాతవార్త) :** ఈనెల 8వ తేదిన కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా కొల్లూరు నుండి దోనేపూడి వైపు వెళ్ళు వాహనాలను కొల్లూరు గ్రోమోర్ సెంటర్ నుండి లెఫ్ట్ తీసుకుని కరకట్ట మీదుగా దోనేపూడి కరకట్ట దగ్గర రైట్‌కు తీసుకుని వెళ్ళవలెనని, అదే విధంగా దోనేపూడి నుండి కొల్లూరు వైపు వెళ్ళు వాహనాలు దోనేపూడి దగ్గర రైట్‌కు తీసుకుని కరకట్ట మీదుగా కొల్లూరు లాక్ సెంటర్ నుండి గ్రోమోర్ సెంటర్ వరకు వచ్చి వెళ్ళవలెనని అదే విధముగా గుడికి వచ్చే ట్రాక్టర్లు, పోలీసు వారు అనుమతి లేకుండా డిజె సౌండ్ సిస్టమ్స్ పెట్టుకుని వస్తే డిజె సౌండ్ సిస్టమ్ సీజ్ చేసి కేసు నమోదు చేయబడినని కొల్లూరు పోలీసులు తెలిపారు.

# గర్బిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**కొల్లూరు, మార్చి 6, (ప్రభాతవార్త) :** మహిళలు గర్భం దాల్చిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. శుక్రవారం కొల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా పిఎంఎవివై పథకం మరియు గర్బిణీలు, బాలింతలు, పౌష్టికాహారం ఆరోగ్య విషయాలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. సమావేశంలో సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ గర్భవతులకు ఈ పథకంపై వివరిస్తూ మొదటి కాన్పుకు రూ.5000లు రెండవ కాన్పుకో ఆడపిల్ల పుడితే రూ.6000లు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని ముందుగా అంగన్‌వాడీ కేంద్రంలో తమ పేర్లను



నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేసిన పౌష్టికాహారాన్ని సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తీసువాలన్నారు. రక్తహీనత రాకుండా వైద్యుల సలహాలు పాటిస్తూ ఘనమైన పోషకాహార పదార్థాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కళాపకర్షణ కార్యక్రమం

**చేబ్రోలు(పొన్నూరు), మార్చి 6,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న అతిపురాతన దేవాలయం శ్రీ గంగా



పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో శుక్రవారం కళాపకర్షణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చండీహోమాలు, శాంతిహోమాలు నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చొరవతో దేవాదాయశాఖా ధికారులు రూ.93.33లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు పనులు ప్రారంభించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడమే ధ్యేయం

**పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త:** ముస్లీం సామాజిక వర్గంలో నిరుపేదలను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఏపిజె అబ్దుల్ కలాం షాదీఖానా కమిటి పనిచేస్తోందని షాదీఖానా కమిటి సభ్యులు చెప్పారు.



పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ బిబిజాన్ అనారోగ్యంతో బాధపడుతుంటే వారికి వైద్యం నిమిత్తం షాదీఖానా కమిటి నుంచి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు పేద ముస్లీంల సంక్షేమానికి షాదీఖానా కమిటి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఎండి రహంతుల్లా, కరిముల్లా, పఠాన్‌నూర్‌ఖాన్, సయ్యద్ ఇస్మాయిల్, షమ్మ సుల్తానా, పఠాన్ పిరోజ ఖాన్, షేక్ బాజిసాహెబ్, మగ్బుల్‌బేగ్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**తెనాలి టౌన్, మార్చి6,(ప్రభాతవార్త):** శాసనమండలిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు లపై మంత్రి అచ్చం నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మంత్రి హోదాలో ఉండి మాజీ ముఖ్యమంత్రి జగన్ ను శాసనమండలి ఛైర్మన్ రాజు లను ఉద్దేశించి మీరు క్రిస్టియన్లు అనటం ఆయన అహంకారానికి, బాధ్యతా రాహిత్యానికి నిదర్శన మన్నారు. ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మతపరమైన వ్యాఖ్యాలతో కించపరచిన అచ్చెన్నాయుడు వెంటనే మాజీ ముఖ్యమంత్రి జగన్, శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజులకు క్షమాపణ చెప్పాల్సిందేనంటూ, అచ్చేన్నాయుడుకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ సెంటర్లో మున్సిపల్ కార్యాలయం ఎదుట మంత్రి అచ్చేన్నాయుడు దిష్టిబొమ్మ దహనం చేశారు. మతపరమైన వ్యాఖ్యలతో అవమానపరిచిన మంత్రి అచ్చెన్నాయుడుని వెంటనే రాష్ట్ర మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# గర్బిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**వేమూరు, మార్చి 6, (ప్రభాతవార్త) :** గర్బిణీ స్త్రీలు శిశువు ఆరోగ్య పరిరక్షణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణప అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్వీన్ మాట్లాడుతూ గర్భిణీ



స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వైదుయల సలహాలు పాటించాలన్నారు. అదే విధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయించటం నేరమని వివరించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి, అంగ్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

# జనగనణ నిర్వహణపై సమీక్షా సమావేశం

**తెనాలి మున్సిపాలిటీ మార్చి6, (ప్రభాతవార్త):** దేశవ్యాప్తంగా నిర్వహించ బడనున్న జనగణన-2027 కార్యక్రమం నేపథ్యంలో, శుక్రవారం స్థానిక తహసీల్దార్



కార్యాలయంలో, మండలస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించా రు. తెనాలి మండల తహశీల్దార్ కేవి. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అత్తోట దీప్తి, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓ లు మరియు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. రాబోయే మే1నుండి మే31 వరకు జనగణన నిర్వహించ బడనున్నందున, సంబంధిత అధికారులకు చేపట్టాల్సిన బాధ్యతలు, విధానాలు మరియు సమన్వయంపై మార్గదర్శకాలు ఇవ్వబడినవని, జనగణన జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం కావున అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని తహశీల్దార్ కేవి. గోపాలకృష్ణ సూచించారు.

# ముమ్మరంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

**వట్టిచెరుకూరు, మార్చి 6, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, ఓబుల్ నాయుడుపాలెంలో శుక్రవారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని ఓబుల నాయుడుపాలెం గ్రామంలో ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు చింతా శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో కొర్రపాటి నాగేశ్వరరావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు. స్వచ్ఛందంగా చిరువ్యాపారులు, రోజువారీ కూలీలు సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ సభ్యత్వం తీసుకోవడం ఆనందదాయకమని తెలియజేశారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్న జనసేన పార్టీ నేతలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, గుంటూరు నగర ఉపాధ్యక్షుడు మరియు ఏపీ స్టేట్ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ చింతా రేణుకారాజు, గ్రామ అధ్యక్షులు తట్టల సురేష్, పార్టీ నాయకులు, నాగినేని సునీల్ కుమార్, చెన్నకేశవులు, ప్రసాదు, తదితర జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

## -ఆర్వీఐటి కళాశాల ఛైర్మన్ ఆర్వి వంశీకృష్ణ

పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆర్వీఐటీ కళాశాల ఛైర్మన్ ఆర్వి వంశీకృష్ణ విద్యార్థులకు సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని ఆర్‌విఐటీ కళాశాలలో శుక్రవారం పేర్‌వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీకృష్ణ మాట్లాడుతూ నాల్గవ సంవత్సరం పూర్తి చేసుకొన్న విద్యార్థులు ఏ ఉద్యోగంలో చేరినా క్రమశిక్షణతో మెలగాలన్నారు. మనం చేసే ఉద్యోగంలో కష్టాలు, నష్టాలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటన్నింటిని పరిష్కరించుకొంటూ ముందుకు సాగాలన్నారు. ఏ ఉద్యోగంలోనైనా, ఏ పనిలోనైనా కష్ట, సుఖాలు తప్పనిసరిగా ఉంటాయన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వి కృష్ణయ్య మాట్లాడుతూ చదువుతోపాటు, ఉద్యోగంతోపాటు సామాజిక స్పృహ కూడా కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు మాతృ దేశాన్ని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను గౌరవించాలన్నారు. ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో ముందు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాలూరి మల్లికార్జున, కళాశాల డీన్ డి. శ్రీధర్ మాట్లాడారు. అనంతరం మూడవ సంవత్సరం విద్యార్థులచే నిర్వహించిన



సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ పి. దినేష్‌బాబు, డాక్టర్ భారతిదేవి, మనోజ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

